ANDHRA JYOTI, Vijayawada. Regd. No. H 641

Telephone: 4343

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

చందా రేట్లు

	సాధారణ చందాదారులకు రు. న.పై.	పోస్టుచందాదారులకు రు. న.పై
ఒక మాసానికి	3-75	4-25
మూడు మాసాలకు	11-25	12-75
ఆరు మాసాలకు	22-50	25-50
సంవత్సరానికి	45-00	50-00

మేనేజింగ్ మేనేజర్
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 534, విజయవాడ-2.

రంగు మార్చే నీరు

లండన్, మార్చి 15 — తంబర్లాండ్‌లో తలవిండా స్నానం చేయగానే రోజాలు ఉదారంగుగా మారిపోతున్నాయి. ఇందుకు కారణం అక్కడి నీటి సరఫరాలో ఏదో లోపం వున్నట్టు భావించబడుతున్నది. మరొక ప్రాంతానికి చెందిన శ్రీ అక్కడ" హెయిరు కటింగ్ సెలూన్" లో మొన్న క్రాపు చేయించుకున్నప్పుడు తలకు నీరు తగలగానే కేశాలు ఉదారంగు దాల్చాయి. ఆమె చెరసిన వెంట్రుకలు కూడా రంగు మారాయి. ఈ విషయాన్ని గురించి దర్యాప్తు జరిపించాలని ఆమె స్థానిక ఎమ్. పి. కి వ్రాసింది.

సంపుటి 7 :: సంచిక 252 | విజయవాడ, మార్చి 16, 1967 గురువారం | 6 పేజీలు :: 12 పైసలు

లోకసభ స్పీకర్ పదవికి కాంగ్రెసు అభ్యర్థిగా శ్రీ సంజీవరెడ్డి

పార్లమెంటరీ పార్టీలో ప్రధాని ప్రతిపాదనకు మాజీ కేంద్రమంత్రి అంగీకారం

న్యూఢిల్లీ మార్చి 15—

లోకసభ స్పీకర్ పదవికి కాంగ్రెసు అభ్యర్థిగా శ్రీ నీలం సంజీవరెడ్డిని కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ నేడు నిర్ణయించింది

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ చేసిన ఈ ప్రతిపాదనలు పార్లమెంటరీ పార్టీ హర్షధ్వానాల మధ్య ఏకగ్రీవంగా ఆమోదించింది

శ్రీ సంజీవరెడ్డి ఈ సూచనను అంగీకరించినట్టు ప్రధాని ఒక ప్రశ్నకు సమాధాన మిచ్చారు.

డిప్యూటీ స్పీకర్ పదవికి ఎవరినీ నిర్ణయించలేదు



విజయవాడలో అఖిలభారత పశుప్రదర్శనానికి జ్యోతిని వెలిగించడం ద్వారా ప్రారంభోత్సవం చేస్తున్న రాష్ట్ర వ్యవసాయ మంత్రి శ్రీ పి తిమ్మారెడ్డి

"కాంగ్రెసు మెజారిటీ తగ్గినంత మాత్రాన అనిశ్చితస్థితి ఏర్పడదు"

నిర్మాణాత్మకమైన కృషిలో రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రం తోడ్పడగలదని ప్రధాని ఇందిర హామీ

న్యూఢిల్లీ మార్చి 15—

కాంగ్రెసు మెజారిటీ కేంద్రంలో తగ్గిపోయిందనే కారణంతో అనిశ్చిత పరిస్థితి నెలకొనగలదనే భయసందేహాలు అనవసరమని, అధారరహితమని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ నేడు స్పష్టపరచారు.

ఈ పరిస్థితి వ్యవస్థా రాజకీయమార్పులు పుండిగలవనే సందేహం అనవసరమని కూడా ఆమె అన్నారు.

"ఇండియా దినదిన ప్రవర్ధమానం అవుతున్న జాతి" అని ఆమె నేడు జాతి నుద్దేశించి రేడియోలో ప్రసంగిస్తూ అన్నారు.

రాష్ట్రాలలో ప్రభుత్వాలు ప్రశాంత వాతావరణం ఏర్పడినందుకు ఆమె హర్షం ప్రకటించారు. రాజస్థాన్ ఒక్కటే ఈ విషయంలో మినహాయింపవలసి వచ్చినదని ఆమె అన్నారు.

రాజస్థాన్‌లో సాధారణ ఎన్నికలు ఏర్పడిన వెంటనే రాష్ట్రపతి పరిపాలనను రద్దు చేయడం జరగగలదని ఆమె అన్నారు.

రాష్ట్రాలకు కేంద్రం సహాయం

రాజకీయాలతో నిమిత్తం లేకుండా రాష్ట్రాలలో ఏర్పడిన ప్రభుత్వాలు దేశ పునర్నిర్మాణంలోను, దేశ సర్వతోముఖాభివృద్ధికి జరుగుతున్న కృషిలోను కేంద్రంలో స్వాస్థ్యముతో కాగలవని శ్రీమతి గాంధి అన్నారు నిర్మాణాత్మక కృషిలో రాష్ట్రాలకు కేంద్రం పూర్తి సహకారం నివ్వగలదని ఆమె ఉద్ఘాటించారు. అదే విధంగా కేంద్రంలో ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రుల సహకారం కోసం తాను ఎదురుచూస్తున్నానని అన్నారు.

విద్యా విధానంలో సంస్కరణలు

దేశంలోని విద్యా విధానంలో త్వరితగతిని సంస్కరణ జరగాలని, వివిధ రంగాలలో ముఖ్యంగా ఆహార రంగంలో కొరతను ఎదుర్కొనడానికి ఉత్పత్తిని పెంచాలని ప్రధాని విజ్ఞప్తి చేశారు.

విద్యార్థుల అల్లర్లు

గత సంవత్సరం విద్యార్థుల అల్లర్లను గురించి ప్రస్తావిస్తూ, దానికి కారణమేదైనప్పటికీ మన విద్యా విధానాన్ని సంస్కరించవలసిన అవసరతకలదని అది హెచ్చరిస్తున్నదని శ్రీమతి గాంధి చెప్పారు.

కేంద్రంలోను, రాష్ట్రాలలోను కాంగ్రెసు పార్టీ మెజారిటీ తగ్గిపోవడాన్ని గురించి ప్రస్తావిస్తూ ఇది "అత్యంత ప్రధానమైన పరిణామం" అని వర్ణించారు.

"ప్రజాసామ్య వ్యవస్థలో మార్పు సహజం. ఎన్నికల్లో ప్రభుత్వాలు ఏర్పడడం ప్రజాస్వామ్య వ్యవస్థ పటిష్ఠంగా పనిచేస్తున్నదనడానికి సూచన" అని శ్రీమతి గాంధి ఉద్ఘాటించారు.

ఆహార పరిస్థితి

వర్తమాన సంవత్సరంలో ఆహార పరిస్థితి క్లిష్టంగా వున్నదని, ఇది మరింత క్లిష్టం కాగలదని ప్రధాని అన్నారు.

జాతీయ భాషల నన్నింటిని అభివృద్ధి చేయాలని, తక్కువ బడ్జెటుగల గ్రంథాలను వెలువరించడానికి ఒక శ్రద్ధ చూపాలని జ్ఞాన సాంస్కృతిక వాహక సాధనాలుగా ఉపయోగపడేటట్లు అనువాదాలకు ప్రాముఖ్యమివ్వాలని ఆమె వివరించారు.

ప్రధాని ప్రసంగం పూర్తి పాఠం.

భారత ప్రభుత్వ నాయకురాలిగా మరొకసారి నాపై మోపిన గురుతర బాధ్యతను నిర్వహించడంలో మీ సహకార, సుహృద్భావాలను, ఆశీర్వచనాలను అభ్యర్థించడానికే నేను మాట్లాడుతున్నాను.

"నేను వినమ్రతతో ఈ మహాకృషి నిర్వహణకు నన్ను పునరంకితం చేసుకొంటున్నాను. ఈ దేశ ప్రజలలో నాకు 50 కోట్ల మంది సహోదరులు. సద్విమర్శకులు, నన్ను హితులు వున్నారని తెలుసు.

"జనరల్ ఎన్నికలు మంచి అనుభవాన్ని ఇచ్చాయి. అది జాతి అభివృద్ధిని పరిపక్వ రాజకీయాలవైపు నడుపుతుందని నేను విశ్వసిస్తున్నాను.

"ఎన్నికల నిర్వహణ వాటి ఫలితాలపై మిమ్మల్ని అభినందించాలి. మీరు స్వేచ్ఛా భారత పౌరులు. మీకు నచ్చిన విధంగా ప్రతినిధులను ఎన్నుకొనడమే కాదు. ప్రజాస్వామ్య వ్యవస్థలో విశ్వాసాన్ని మరింత విస్పష్టంగా చాటి చెప్పారు.

కాంగ్రెసు చరిత్ర

"భారత జాతీయ కాంగ్రెసు స్వాతంత్ర్య పోరాటంలోను, స్వాతంత్ర్య సాధనకోసం తదాదిగాను దేశాన్ని నడపడంలో చరిత్రాత్మకమైన పాత్రను నిర్వహించింది.

"అవసరమైనప్పుడు సుస్థిరత్వాన్ని నెలకొల్పింది పరిణామ దీశాలను వెదజల్లింది. అవి పేరూని నిలబడడానికి దోహదం కల్పించింది."

"ప్రభుత్వంలో మెజారిటీ తగ్గడంవల్లగాని, రాజకీయమైన మార్పులు రావడం వల్లగాని అనిశ్చిత పరిస్థితి లేక భయాందోళనలు కలగడానికి అవకాశంలేదని భావిస్తున్నాను.

"ఇండియా సుస్థిరమైన, సుచేతనమైన జాతి, అన్ని రాష్ట్రాలలోను ప్రజాభిప్రాయాలను మన్నించే ప్రభుత్వాలే ఏర్పడతాయని నా విశ్వాసం. రాజస్థాన్‌లో రాష్ట్రపతి పాలన ఏర్పడడం విచారకరమైన విషయం.

బొంబాయి నుంచి మార్చి 14 వ తేదీన విమానంలో బెంగుళూరు వచ్చిన ఒక ప్రయాణీకుని నుంచి సుమారు లక్ష రూపాయల విలువగల దొంగ బంగారాన్ని సెంట్రల్ ఎక్సయిజ్ అధికారులు స్వాధీనం చేసుకొన్నారు.

రైల్వే బడ్జెట్టు

మార్చి 20వ తేదీన పార్లమెంట్‌లో ప్రతిపాదన

న్యూఢిల్లీ. మార్చి 15—రైల్వేలమంత్రి శ్రీ పి. ఎం. పూనాచా, సహాయమంత్రి శ్రీ వరిమళమోపి నిన్న రైల్వే బోర్డు అధికారులతో సంప్రతింపులు జరిపారు.

మార్చి 20 వ తేదీన కొత్త పార్లమెంటులో ప్రతిపాదించనున్న రైల్వే బడ్జెట్టు గురించి వారు చర్చించినట్టు తెలుస్తున్నది.

1966-67 వ సంవత్సరపు రైల్వే పద్దు పార్లమెంటరీ డిమాండ్సును మార్చి 18 వ తేదీన పార్లమెంటుకు సమర్పిస్తారు.

మైసూరు అసెంబ్లీ స్పీకర్‌గా శ్రీ బాలిగ తిరిగి ఎన్నిక

బెంగుళూరు మార్చి 15— మైసూరు అసెంబ్లీ స్పీకర్‌గా శ్రీ వి. వైకుంఠ బాలిగా (కాంగ్రెసు) తిరిగి ఎన్నికయ్యారు.

శ్రీ బాలిగా మైసూరు అసెంబ్లీ స్పీకరుగా ఎన్నికకావడం ఇది రెండవసారి. 122-37 ఓటతో ఆయన గెలుపొందారు.

అంతకు ముందుగా అసెంబ్లీకి ఎన్నికైన 216 మంది సభ్యులలో 209 మంది ప్రమాణ స్వీకారం చేశారు. స్పీకరు పదవికి ఎన్నికైన శ్రీ బాలిగాను ముఖ్యమంత్రిశ్రీ వీరేంద్ర పాటిల్ అభినందించారు.

పశ్చిమ జర్మనీ ప్రెసిడెంట్

కలకత్తాలో ఘనస్వాగతం

కలకత్తా. మార్చి 15— జర్మనీ ఫెడరల్ రిపబ్లిక్ ప్రెసిడెంటు డాక్టర్ హెన్‌రిక్ ల్యూబ్కే సతీసమేతంగా బట్వాడాలోనుంచి ప్రత్యేక విమానంలో నేడు ఇక్కడికి వచ్చారు ఆయన డమ్‌డమ్ విమానాశ్రయంలో 30 నిమిషాలసేపు వున్న తర్వాత తిరిగి బయలుదేరి కాబూలు వెళ్ళారు.

డాక్టర్ ల్యూబ్కే దంపతులకు విమానాశ్రయంలో పశ్చిమ బెంగాల్ గవర్నర్ మిస్ పద్మజానాయుడు, కలకత్తాలో జర్మనీ కాన్సుల్-జనరల్ డాక్టర్ ఇ.పి. రాన్ డౌన్ నేపాల్ కాన్సుల్-జనరల్, మేజర్-జనరల్ జి. ఎన్. భాపా ప్రభృతులు స్వాగతం చెప్పారు.

డాక్టర్ రాధాకృష్ణన్ ఈ సందర్భంలో పంపిన సందేశాన్ని గవర్నర్ మిస్ పద్మజా నాయుడు ఇక్కడ డాక్టర్ ల్యూబ్కేకు అందచేశారు.

హైదరాబాద్. మార్చి 15— ఆంధ్రప్రదేశ్ వాక్స్ బోర్డు రద్దుకాలాన్ని నేత్రిల్ ఒకటవ తేదీవరకు పొడిగించారు.

సక్రమంగా ఎరువుల పంపిణీకి కర్షక ప్రతినిధులతో కమిటీల ఏర్పాటు

విజయవాడలో అఖిలభారత పశు ప్రదర్శనాన్ని ప్రారంభిస్తూ వ్యవసాయ మంత్రి శ్రీ తిమ్మారెడ్డి సూచన

పంటల అభివృద్ధి సంఘాలను కూడా ఏర్పాటు చేయనున్నారట

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విజయవాడ. మార్చి 15—

వేర్వేరు రకాల పంటల ఉత్పత్తిని అధికం చేయడానికి ప్రభుత్వం త్వరలో పంటల అభివృద్ధి సంఘాలను ఏర్పాటు చేయనున్నదని రాష్ట్ర వ్యవసాయ, పశుపోషణ శాఖ మంత్రి శ్రీ పి తిమ్మారెడ్డి నేటి ఉదయం ఇక్కడ తెలియచేశారు

ఇరువదవ అఖిల భారత పశుప్రదర్శనానికి నేటి ఉదయం వ్యవసాయ మంత్రి ప్రారంభోత్సవం చేశారు.

ఇండియన్ వ్యవసాయ పరిశోధన కౌన్సిల్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ కె. కె ఆయా సభకు అధ్యక్షత వహించారు.

పశుగణాభివృద్ధి శాఖ డైరెక్టర్ శ్రీ కృష్ణారావుస్వాగతం పలుకగా వ్యవసాయానికి పశు సంరక్షణకు అవినాభావ సంబంధ కలదని అన్నారు.

పాలఉత్పత్తిలో, విదేశాలతో పోల్చిచూస్తే మన దేశం చాలా హీనస్థితిలో వున్నదని ఆయన అన్నారు.

పశుగణాభివృద్ధికి మన రాష్ట్రంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. విజయవాడ, హైదరాబాద్‌లలో పాలప్రాజెక్టులను నెలకొల్పామని ఆయన తెలిపారు.

కేంద్రప్రభుత్వం విస్తరణ కమిషనర్ శ్రీ డి. వి. రెడ్డి మాట్లాడుతూ, పశుగణాభివృద్ధికి, ముఖ్యంగా మూడు విషయాలు గమనించాలని అన్నారు. అవి పోషణ, పెంపకం విషయంలో తగు శ్రద్ధ వహించడం పశుగ్రాసం బ్యాంకులు, పశుగ్రాస మిశ్రమ కేంద్రాలు స్థాపించడం అని ఆయన అన్నారు. వాటి స్థాపనకు వ్యయ ప్రయాసలకు లోను కావలసివస్తున్నది ఆయన తెలియచేశారు,

రాష్ట్ర వ్యవసాయ మంత్రి ప్రకటన

మంత్రి శ్రీ తిమ్మారెడ్డి ప్రసంగిస్తూ దేశానికి స్వరాజ్యం వచ్చిన తర్వాత ప్రజాశాఖల ద్వారా అనేక కార్యక్రమాలు చేపట్టామని, వ్యవసాయాభివృద్ధికి పి.డబ్ల్యు.డి డిపార్టుమెంటు వ్యవసాయశాఖతో సహకరిస్తే ఉత్పత్తి రెట్టింపుగా అగునని ఆయన తెలియచేశారు.

ఎగ్జిబిషన్ ఏర్పాటు

మార్కెట్, మరి ఏ రాష్ట్రంలోను లేదని ఆయన అన్నారు.

అయిదారు రాష్ట్రాలనుంచి అమోనియం సల్ఫేట్ మనరాష్ట్రానికి దిగుమతి అవుతున్నదని అన్నారు.

మన రైతాంగానికి రసాయనిక ఎరువులు

(మిగతా 4 వ పేజీలో)

పరిపాలన సంస్కరణల నిర్వహణ సమస్య

కమిటీ నివేదికపై జూన్ నాటికి నిర్ణయాలు గైకొనగలమని ముఖ్యమంత్రి ప్రకటన

అవినీతి నిర్మూలన విషయమై ప్రభుత్వం శ్రద్ధగా పరిశీలిస్తున్నదని శ్రీ బ్రహ్మానందరెడ్డి వివరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి) హైదరాబాద్ మార్చి 15—

పరిపాలనా సంస్కరణల కమిటీ చేసిన సిఫారసులను అమలు పరచే విషయమై ఈ సంవత్సరం జూన్ నాటికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాన్ని తీసికొనవచ్చునని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడిక్కడ తెలియజేశారు

పరిపాలనా సంస్కరణల కమిటీ తన నివేదికను కిందటి సంవత్సరం ప్రభుత్వానికి సమర్పించింది. ఆ సంఘానికి అప్పటిమంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి అధ్యక్షుడుగా పని చేశారు.

ఈ సంఘం అందచేసిన నివేదికపై రాష్ట్ర శాసనసభ కిందటి సమావేశంలో చర్చకూడా జరిగింది.

అదనపు భూమిశిస్తు రూపంలో ప్రభుత్వ కోల్పోతున్న ఆదాయాన్ని భర్తీ చేసుకొనడానికి ప్రభుత్వం ఎట్టి చర్యలను తీసికొనబోతున్నదని ప్రశ్నించగా, ఆ విషయాన్ని కమింకా పరిశీలించవలసి వున్నదని ముఖ్యమంత్రి బదులు చెప్పారు.

జిల్లా, తాలూకా స్థాయిలలో పరిపాలనా నిర్వహణలో జరుగుతున్న కాలహరణాన్ని గురించి తన దృష్టికి తీసికొనివచ్చి, పరిపాలనను పటిష్ఠం చేయడానికి ఏవైనా దరలను గైకొననున్నారా అని ఒక విలేకరి అడుగగా, ఆ విషయమై కొన్ని సూచనలు చేయవలసిందిగా ఆయనను ముఖ్యమంత్రి కోరారు.

పరిపాలనలో అవినీతి నిర్మూలన విషయమై ప్రభుత్వం శ్రద్ధగా పరిశీలిస్తున్నదని ముఖ్యమంత్రి ప్రకటించారు.

వైద్య శిబిరాల నిర్వహణ

హైదరాబాద్. మార్చి 15 — సివిల్ అసిస్టెంట్ సర్జన్ల సంఘం తరఫున ఇబ్రహీంపట్నం. మేడ్చల్. కాండూరు. కీసరలలో వైద్య శిబిరాలు నిర్వహించబడినవి.

అంటురోగాల నివారణ కృషిలో ఈ శిబిరాలు ప్రజలకు చాలా సేవ చేశాయి.

లోకంతీరు

"అబ్బబ్బా! మంత్రి అయితే ఇదే గొడవ మనకి తెలియని విషయాలమీద బోలెడు ఉపన్యాసా లివ్వాలి."

డాక్టర్ చెన్నారెడ్డి

హైదరాబాద్. మార్చి 15 — కేంద్ర ప్రభుత్వంలో ఉక్కు, గనులు, లోహాల శాఖ మంత్రిగా నియమితులైన డాక్టర్ ఎం చెన్నారెడ్డి గురువారం నాడు హైదరాబాద్ వచ్చి తిరిగి శనివారంనాడు ఢిల్లీ వెడతారు.

డాక్టర్ చెన్నారెడ్డి అధికార మంత్రిగా రాష్ట్రప్రభుత్వంనుంచి రాజీనామా చేశారు.



1967 మార్చి 16 గురువారం
శ్రీ పరాభవనామ సంవత్సర
ఫాల్గుణ శుద్ధ పంచమి
పంచమి - సా॥ 6-06 భరణి ఉ॥ 7-54
వర్జ్యం: రా॥ 8-50 నుంచి 10-34 వరకు

• • •

1967 మార్చి 17 శుక్రవారం
శ్రీ ప భవనామ సంవత్సర
ఫాల్గుణ శుద్ధ షష్ఠి
షష్ఠి రా॥ 7-16 కృత్తిక ఉ॥ 9-46
వర్జ్యం: తె॥ 2-45 నుంచి 4-27 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

ప్రతిపక్షాల ప్రయత్నాలు

ప్రజాస్వామ్య వ్యవస్థకు ఒకటికంటె ఎక్కువ పార్టీ లుండడం ఎంత అవసరమో రెండు మూడింటికంటె ఎక్కువ పార్టీ లుండడ కూడా అంత ప్రతిబంధకమని అందరు అంగీకరించిన విషయమే రెండే ప్రధాన జకీయ పక్షాలున్న బ్రిటన్, అమెరికాలలో ప్రజాస్వామ్యం ఎటి ఒడుదుడుకులు లేకుండా సాగిపోతున్న విషయం కూడా అందరు ఎరిగినదే

ఇదేవిధమైన రాజకీయ వ్యవస్థ ఇండియాలో ఏర్పడడం ఎంతైనా వాంఛనీయం కావి. ఇప్పటిలో ఇండియాలో రెండు పార్టీల వ్యవస్థ, కనీసం మూడు పార్టీల వ్యవస్థ ఏర్పడగల సూచన గోచరించడంలేదు ప్రస్తుం ఇండియా ఒకా నొక రాజకీయ ఘట్టంలో వున్నది జాతి యావత్తు ఒకే కేంద్రాధికారం క్రిందికి వచ్చి నప్పటికి జాతీయ సమైక్యభావం పూర్తిగా పాదు కొనలేదు అరికి వ్యవస్థకు సయితం స్పష్ట మైన, స్థిరమైన ఆకారం ఏర్పడలేదు మత, ప్రాంత భాషా సంబంధమైన భేదాలు ఇంకా ప్రస్ఫుట గా కానవస్తున్నాయి

అయినప్పుడు సువిశాలమైన భారత దేశంలో పలురకాల వైరుధ్యాన్ని ప్రతిబిం బిస్తూ విభిన్న రాజకీయ పక్షాలు అనేకం వుండడం సహజమే ఇ ఇప్పటిలో సమసిపోయి ఏ రెండు మూడు పార్టీలో నికరంగా తేలగల పని శీఘ్రం కూడా అసహజమే

ఈ సత్యాన్ని గుర్తించిన తర్వాత, అట్టి ఆదర్శ యమైన వ్యవస్థకు ప్రత్యామ్నాయం కొన్ని కొన్ని ప్రతిపక్షాలు కలిసి కట్టు వ్యవహరించడం జరిగినా సంతోషించ వలసి దే మొన్నటి ఎన్నికలలో కాంగ్రెసు పెక్కుచోట్ల పరాజయం పొందడానికి ఒక ముఖ్యకారణం, కాంగ్రెసు ఒక్కటే ఒక పార్టీగా వు డిపోయి, మిగతా పార్టీలు రకరకాలు పొత్తు కుదుర్చుకోవడమే

ఇదేవిధమైన పొత్తు కుదుర్చుకొనడానికి పార్లమెంటులో వివిధ ప్రతిపక్షాలు ఇప్పుడు ప్రయత్నం చేస్తున్నాయి ఎన్నికలలోవలెనే, ఎన్నికల తర్వాతకూడా ఏమాత్రపు ఏక మనస్కత కలిగిన పార్టీలైనా రెం డో, మూడో గూపు గా ఏర్పడి వ్యవహరిస్తే, కనీసం ప్రతిపక్షాలకు సంబంధించి ంతవరకు ప్రస్తు తపు గందరగోళం చాలవరకు సమసిపోవచ్చు ఎవి కలలో అనుభ న్ని చూస్తే ఇది అసం భవం కానక్కరలేదు

లోక సభలోని మితవాద పక్షాలు ఒక గూపుగా అతివాద పక్షాలు మరొక గ్రూపు మైక్యం కావడానికి యత్నిస్తున్నట్టు తెలుస్తున్నది అయితే ఏవి మితవాదపక్షాలు, ఏవి కావు అనే విషయం ద్ద భిన్నాభిప్రాయాలు రావచ్చు ఉదాహరణకు డి ఎం కె ఏ వాదానికి చెందినది? అది మితవాద పక్షమని స్వతంత్ర జనసంఘ పార్టీలు, అతివాదపక్ష మని సోషలిస్టు పార్టీలు భావిస్తునాయి

ఇదేవిధంగా కమ్యూనిస్టు పార్టీలు రెండిటిని విడిచిపుచ్చి సోషలిజంలో విశ్వాసం కలిగిన మిగతా పార్టీలన్నీ ఏకం కావాలని ప్రజా సోషలిస్టుపార్టీ భావిస్తుండగా, ఎస్ ఎస్ పి మొ లైనవి మ్యూనిస్టులను కూడా చేర్చు కొనాలని భావిస్తున్నాయి

ఈ భిన్నాభిప్రాయాలు ఒక కొలిక్కి వచ్చి, మితవాద అతివాద పక్షాలు కనీస పు కార్యక్రమాలపై ఏకీభవించి రెండు స్పష్టమైన ప్రతిపక్షాలుగా వ్యవహరించగలిగితే మంచిదే ఎనో వైరుధ్యాలు కలిగిన ఈ పార్టీలు యునైటెడ్ ఫ్రంటులుగా, సంయుక్త దళాలుగా సమైక్యమై కొన్ని రాష్ట్రాలలో మిశ్రమ ప్రభుత్వాలనే ఏర్పరచ లేనిది మిశ్రమ ప్రతి పక్షాలుగా రూపొందడానికి అభ్యంతరం ఎందు కుండాలి. ప్రజాస్వామ్యం సక్రమంగా నడవ డానికి బలమైన ప్రతిపక్షం అవసరమని భావించే వారిందరు ఇటి పరిణామాన్ని పార్లమెంటు లోనే కాదు, రాష్ట్ర శాసనసభలలో కూడా ఆహ్వానించాలి

ఇంతకంటె ముఖ్యమైంది ప్రతిపక్షాలు బాధ్యతాయుతంగా, క్రమశిక్షణతో ప్రవర్తించ డం మూడవ లోకసభ ఇట్టి ప్రవర్తనకు చరి త్రలో ప్రసిద్ధికెక్కే అవకాశం లేదు దాదాపు ప్రతి సమావేశంలో ఏవో కొన్ని సభాధిక్కా రాలు సన్నివేశాలు, సభ వాయిదాలు వగైరా లెన్నో పరిపాటి అయిపోయాయి నాల్గవ లోక సభలో ఇట్టి సంఘటనలు జరుగకుండా నివారిం చడా కి మన పజాస్వామ్యానికి ఆరోగ్యప్రద మై సంప్రదాయాలను నెలకొల్పడానికి ప్రతి పక్షాలు యత్నించాలి దీని బాధ త పూర్తిగా ప్రతిపక్షాలదేనని చెప దానికి వలనుపడదు వాటి బలహీనతను ఆసరా చేసుకుని ప్రభుత్వ పక్షం సయితం యథేచ్ఛగా ప్రవర్తి చిన సందర్భాలు లేకపోలేదు ప్రతిపక్షాల కోర్కెలు సహేతుక మైనవా కావా అని పరిశీలన కూడా చేయకుండా త్రోసిపుచ్చిన సన్నివేశాలు లేకపోలేదు

లోకసభలో కనీస శిక్షణను, సభా మర్యాద లను కాపాడే విషయాన్ని గురించి ప్రతిపక్షాలతో ప్రధాని ఇందిరా గాంధి చర్చించారు. ఈ సమ స్యపై మాటవరసకు సమాధానం కి దిరినంతలో ప్రయోజనం లేదు ప్రతిపక్షాలను ఈ విష మై తప్పుపట్టడానికి ముందు ప్రభుత్వపక్షం కూడా పూర్వీకంకంటె బాధ్యతాయుతంగా ప వర్తించడం నేరాలి ప్రభుత్వ పక్షా కి పూర్వపు సంఖ్యా బలం లేదుకనుక ప్రతిపక్షాల హేతు వాదన లను శ్రద్ధగా ఆలకించే సహనం దా కి సహ జంగానే అలవడగలదని ఆశించవచ్చు అదే విధంగా, తాము ఇక శాశ్వతంగా దుర్బల స్థితిలో వుండిపోక త్పదని. కాంగ్రెసును అధికార స్థా నుంచి కదలించడం అసాధ్య మ ఒక విధమైన నిస్పృహకు లోనైన కారణంగానే ప్రతిపక్షాలు బాధ తారిహి ంగా ప్రవ ర్తించడం జరిగింది ఇప్పుడు అట్టి నిస్పృహ అనవసరం కాంగ్రెసు అజేయ కాదని, పార్టీ లతో ప్రమేయం లేకుండా సమరమైన పరిపాల నను మాత్రమే ప్రజలు కోరుతున్నారని తేలి పోయింది కనుక కాంగ్రెసేతర పక్షాలు తమ నిస్పృహను వర్జించి పార్లమెంటులోను శాసన సభలలోను సవ మైన ప్రజాస్వామిక సంప్ర దాయాలకు దోహదం కియాలి

ప్రెసిడెంట్ కాని ప్రెసిడెంట్

పోలిటిక్స్ విద్యార్థులకు సుపరిచితమైన సూక్తి

ఒకటి ఇంపరలో వు దేది: బిటిష్ రాజు రాజ్యం చేస్తాడుగాని పరిపాలన చేయడు అమె రికా ప్రెసిడెంట్ పరిపాలన చేస్తాడు గా ని రాజ్యం చేయడు ఫ్రెంచి అధ ఉడు రాజ్యమూ చేయడు పరిపాలనా చేయడు

ఈ సూక్తి డిగోల్ అధికారానికి రావ డానికి ముందెప్పుడో పుట్టింది ఇప్పుడు ఫ్రాన్సులో పరిపాలనాధికారం ఆయనదే కనుక. పై సూక్తి పూర్తిగా నిజం కాదు దానిలో ఫ్రెంచి అధ్యక్షుని ప్రసక్తి తీసివేసి ఇండొ నీసియా అధ్యక్షుని పేరు చేరితే సరిపోతుంది ప్రెసిడెంట్ సుకర్ణో ఇప్పుడు రాజ్యమూ చేయ డంలేదు, పరిపాలనా చేయడం లేదు

కొన్నేళ్ళ క్రిందట ఆయన బ్రిటిష్ రాజు, లేక రాణివలె యథేచ్ఛం రాజ్యం చేయాలని, అమెరికా ప్రెసిడెంట్‌వలె పరిపాలన కూడా చేయాలని ఆశపడ్డాడు. ఈ రెండు చేయగలి గింది నియతలే అందుచేతనే ఆయన ను నియంతగా కూడా పెక్కుమంది భావించడం జరిగింది

ఈ అత్యాశకు పోవడమే ఆయన పతనా నికి దారితీసింది ప్రస్తుత ఆయన పేరుకు మాత్రమే ప్రెసిడెంటు ఉదైనా ఇండొనీసి యాలో తిరిగి ఎన్నికలు జరిగేవరకే ఆయనకు గల పరిపాలనాధికారాలన్నీ తాత్కాలికాధ్యక్షుని పేరుతో జనరల్ సుహార్తోకు శాశపరచడం జరి గింది అంటే ఇండొనీసియాకు ఇప్పుడు ఇద్దరు అధ్యక్షు న్నమాట బహుశా ఇద్దరూ తాత్కాలి కాధ్యక్షులే కాని, నిజమైన అధికారంమాత్రం ఒకరిదే

ప్రెసిడెంటు కాని ప్రెసిడెంటుగా తనను మిగిల్చినప్పటికి ఇదే చాలునని సుకర్ణో తల పోస్తున్నాడట త అధికారాల తొలగింపు ఆయనకు పెద్దగా బాధ కలిగించలేదట దేశ స్వాతంత్ర్యోద్యమంలో ఆయన పూర్వం వహిం చిన పాత్రనుబట్టి ఈ మాత్రపు గౌరవాన్ని ఇండొనీసియా కొత్త పరిపాలకులు మిగిల్చి నట్టు తోస్తుంది దీన్నికూడా ఆయన దక్కించు కుంటాడో, లేక దాన్ని దుర్వినియోగంచేసి తన పూర్వపు అధికారాన్ని తిరిగి సంపాదించుకొన డానికి రహస్య ప్రయత్నాలు చేస్తాడో చూడాలి తన ప్రస్తుతపు అనారోగ్య స్థితినిబట్టి ఆయన అంతటి అఘాయిత్యం చేయబోడనే భావించ వచ్చు.

ప్రపంచ రాజకీయాలు

వార్సా కమ్యూనిస్టు సభ తెరవెనుక....

ఒక ప్రక్క భారతీయులు ఎన్నికల కార్యక్రమంలో సమగ్రులై వుండగా, అవతలి ప్రపంచంలో చాలా విశేషాలు జరిగిపోయాయి. ఎన్నికల సంరం భంలో పున్నందువల్ల భారతీయ పత్రికలు ఈ విష యాలను ప్రచురించలేదు. అయితే కొత్త కేంద్ర ప్రభుత్వం ఏర్పడినప్పుడు ఈ పరిణామాలను పరిశీ లించవలసి వుంటుంది.

ఈ పరిణామాలలో ముఖ్యమైనది కిందటి నెలా ఖరులో వార్సాలో యూరపియన్ కమ్యూనిస్టుపార్టీల సమావేశం అది కమ్యూనిస్టు పార్టీల అగ్రనాయకుల సమావేశం కాకపోవచ్చు. దికేవలం సన్నాహక సమావేశం. అందువల్ల దాంలో అగ్రనాయకులు పిరిగా పాల్గొనవలసిన అవసరం కలగలేదు ఈ సమా వేశానికి పందొమ్మిది యూరో పియన్ పార్టీలు ప్రతి నిధులను పంపాయి.

ఈ రోజులలో ఒక అంతర్జాతీయ సమావేశంలో ఎవరు పాల్గొన్నారన్నది మాత్రమే ముఖ్య కాదు ఎవరు పాల్గొనలేదన్నదికూడా ముఖ్యమే. కాగా, వార్సా మావేశంలో కొందరు ప్రముఖులు పాల్గొన లేదు అల్బేనియా ప్రతినిధి ఈ సమావేశంలో పాల్గొని గలరని ఎవ్వరు అనుకోలేదు కొందరి అలగే యుగోస్లావియా కూడా భిన్నమైన సమ స్యలు గల తూర్పు ఐరోపా యూరపియన్ కమ్యూ నిస్టు పార్టీలు ఒక చోట కలుసుకొనడంవల్ల యో జనంలేదు దానిఅభిప్రాయం అందువల్ల అదికూడా ఈ సమావేశంలో పాల్గొనలేదు. పోతే. కొంత కాలంగా స్వతంత్ర విదానాన్ని అవలంబిస్తున్న రుమే నియా నాయకులు కూడా ఈ సమా శానికి రాలేదు.

నార్వే, స్వీడన్, హాలెండ్, బెల్జియం లక్జెం బర్గ్ కమ్యూనిస్టు పార్టీలవారు కూడా ఈ సమావే శానికి గైరహాజరు. వీటిలో కొన్ని "రిజనిస్టు ధోరణు లవల్ల రాలేకపోగా, మరికొన్ని వీకింగ్ అనుకూల ధోరణివల్ల రాలేకపోయినట్టు వ్యాఖ్యానిం బడుతున్నది

పెక్కు కమ్యూనిస్టు పార్టీల ప్రతినిధులు రాక పోవడం వచ్చినవారైనా, ఉదాహరణకు ఇటలీ ప్రతినిధులు, పెడసరపు ధోరణిని అవలంబించడం వల్ల సమావేశం స్వరూపమే మారిందని చెప్పాలి.

యూరపియన్ కమ్యూనిస్టుపార్టీల మహాసభను ఏర్పాటుచేసే విషయాన్ని గురించి చర్చించడానికే ఈ సన్నాహ సమావేశం జరిగింది అంతర్జాతీయ కమ్యూనిస్టు వ్యవస్థను వీకింగ్ బాహాటం గా దిక్కు రించడానికి ప్రారంభించినప్పటినుంచి ప్రపంచ కమ్యూనిస్టు పార్టీల మహాసభ జరపాలన్న ప్రతి పాదన వున్న సంగతి అందరికి తెలిసిందే. తాము లోగడ సంతకాలు పెట్టిన ప్రకటనలన, ఒప్పందా లనుకూడా వీకింగ్ ప్రజుద్దులు ఇప్పుడు త్రోసి రాంటున్నారు.

అందువల్ల, వీకింగ్ అనుసరిస్తున్న విధానాలవల్ల అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమానికే కాక ప్రపంచ శాంతికి కూడా భంగం కలుగుతున్నదని తూర్పు ఐరోపా యూరపియన్ రాజ్యాల మ్యూ నిస్టుపార్టీ నాయకులలో పెక్కుమంది భావిస్తున్నారు.

సమష్టి సమస్యల దరికు ప్రపంచ కమ్యూ నిస్టువారిల సభ జరగాలని సోవియెట్ యూనియన్ చేసిన ప్రతిపాదనను వీకింగ్ అవహేళన చేస్తున్నది

విమర్శిస్తున్నది అని దుయ్యబెట్టడంతోనే ఈ సమా వేశాన్ని పేర్పాటు చేస్తున్నట్టు ఆరోపిస్తున్నది.

పోతే. ఇలాంటి సభను ఏర్పాటు చేయడంపట్ల కమ్యూనిస్టు పార్టీలలో కూడా ద్విముఖాభిప్రాయా లున్నాయి కమ్యూనిస్టువాదం సమావేశపరచి వీకింగ్‌ను అభిశంసించడం వల్ల ఈ భేదాలు తీవ్రతరం కాగలవేమోనని వీరు ఆందోళనను వ్యక్త చేస్తున్నారు. అందువల్ల. మిన్నకుండడమే ఉత్తమం కాగలదని వీరు భావిస్తున్నారు. మాస్కో విధానాలను ఎదుర్కొనకుండా, విమర్శి చకుండా వుంటే చివరికి వైస్ నాయకులే దాకి రాగల రన్నది ఒక అభిప్రాయం చైనా అల్బేనియాలను చూచి చూడనట్టు మిన్నకుంటె చివరికి అ సంస్థ దాంతంతటదే సమసిపోగలదన్నది వీరి ఉద్దేశం.

అందువల్లనే ప్రపంచ కమ్యూనిస్టు పార్టీల మహాసభను సమావేశపరచాలన్న వుద్దేశ్యం ఇటీవలి సంవత్సరాలలో కార్యరూపం దాల్చలేదు.

ఇప్పటి సమావేశాన్ని వార్సాలో ఏర్పాటుచేయ డానికి ముందట పోలెండ్ అంగీకరించలేదు. మరి, వార్సాలోనే నిర్వహించేయడానికి అది ఎట్టకేలకు అంగీకరించినందువల్ల దాని పండేహోను మానాలు తీరినవన్నమాట అయినప్పటికీ. ఈ యూరపియన్ సభ ఏర్పాటు విషయమై తూర్పు ఐరోపా యూరపియన్ కమ్యూనిస్టు పార్టీలలో పెక్కుమంది ఇంకా అనుమానంవుంది.

అందువల్ల, యూరోపియన్ కమ్యూనిస్టు పార్టీ మహాసభ సన్నాహకసంఘం సమావేశంగా జరగవల సినదీ సమావేశం అలా జరగలేదు. దీన్ని అధికార పూర్వకంగా చివరికి మునాయిదా రచనా సంఘంగా నిర్ణయించారు అంటే మహాసభలో చర్చించ వలసిన విషయాలను ఇది సిద్ధం చేస్తుం దన్నమాట." అయితే, ఇది ఎలాంటి నిర్దిష్ట తీర్మానా లను ఆమోదించడం జరగలేదు. మహాసభలో చైనా వ్యవహారం చర్చకు రాగలదట గాని ఎజెండాలో మాత్రం దాని ప్రస్తావన లేదు సంప్రదింపులలోను వుండదు.

యూరప్ భద్రత

మరి ఏడ్రిల్ మే నెలలో ప్రాగ్‌లో జరిగే యూరపియన్ కమ్యూనిస్టు పార్టీల మహాసభ చర్చించే దేమి? ఇ దుకు జవాబుగా ఆ సభలో యూరప్ భద్రత విషయం చర్చించబడుతుందని చెప్పవచ్చు. ఎందువల్లనంటే, ఈ విషయంపై యూరపియన్ కమ్యూనిస్టుపార్టీ లన్నింటి మధ్య ఏకాభిప్రాయం వుంది కారణం ఎలా మ జర్మనీ విధానంలో మార్పు వచ్చే సూచనలు కనిపిస్తున్నాయి.

ఎలాగంటె తమ తీవ్రతరాన్యాలో సంప్రతించ కుండా పశ్చిమ జర్మనీని గుర్తి చడానికి రుమేనియా అంగీకరించిందట. అంతేకాక. మొత్తం జర్మనీ తరపు మాటాడడానికి పశ్చిమ జర్మనీకి గల అధి కారాన్ని అది గుర్తించిందట. పశ్చిమ బెర్లిన్, పశ్చిమ జర్మనీ ఫెడరేషన్ లో భాగ మ కూడా గుర్తించడానికి అది అంగీకరించి దట. ఈ విషయాలన్నింటిని పశ్చిమ పన్నాలిచే ప్రచార చేస్తున్నది. పశ్చిమ జర్మనీలో పశ్చిమ బెర్లిన్ భాగమని పాశ్చాత్య రాష్ట్రాలైనా అనడం లేదు ఈ పరిణామాలన్నింటి వల్ల్యా యూరప్ భద్రత కు ప్రమాదం ఏర్పడిందని మిగిలిన కమ్యూనిస్టు రాజ్యాలు భావిస్తున్నాయి మరి రుమేనియా సోష లిస్టు రాజ్యాలలో చాలా మూర్ఖమైనట్టిదిగా కనిపిస్తు న్నది.

ఇప్పుడు పశ్చిమజర్మనీ అనుసరిస్తున్న పైఖరి కొత్తదికాదు వెనుక హిట్లరి జర్మనీ ప్రభుత్వం కూడా ఇలాంటి విధానాలనే అనుసరించింది. మొత్తంమీద పశ్చిమ జర్మనీ యూరోపియన్ కమ్యూనిస్టు రాజ్యా లకు కొత్త సమస్యలనే తెచ్చిపెడుతున్నది. అందు వల్లనే, వార్సాలో జరిగిన సమావేశం యూరప్ కమ్యూనిస్టు మహాసభపై కాక, యూరప్ భద్రతపై హెచ్చుగా దృష్టి కేంద్రీకరించింది

ఈ సమస్య సోవియెట్ యూనియన్‌కే కాక మొత్తం తూర్పు పశ్చిమ యూరపియన్ రాజ్యాలకు కొరకరాని కొయ్యగా తయారైనది. దీనిపై ఒక సమష్టి వైఖరిని అవలంబించడం కూడా కష్టమే

వార్తలలోనివ్యక్తి

ఉపప్రధాని

శ్రీ మురార్జీదేశాయ్

ఇటీవల "ఇండియన్ రాబర్ట్ బ్రూస్" అని పేరొందిన శ్రీ మురార్జీ దేశాయ్ ఉపప్రధాని కావడ లో ఆశ్చర్యం లేదు ప్రధాని పదవికి ఈ మూడేళ్ళలో మూడు సార్లు ఎన్నిక జరుగగా, ప్రతి సారి శ్రీ మురార్జీ దేశాయ్ పోటీదారు అయి నారు. ప్రయత్నంచేసి, చేసి మొత్తంమీద మూడవసారి ఆయన ప్రధాని పదవి కాక పోయినా. మంత్రివర్గ లో రెండవస్థానాన్ని, విశేష చి ఉపప్రధాని అనే హోదాను సంపాదించారు. ఔనుమరి! దాపుకు పెడితే గాని లంబజాణాలకు ఒప్పుకోరుగదా!

శ్రీ మురార్జీదేశాయి ప్రధాని పదవిని ఆశించడంలో అసహజం లేదు. నేటి కాంగ్రెసు అగ్రనాయకులలో ఆయనే కడు వృద్ధుడు. 1937 నుంచి గత ముప్పయి సంవత్సరాలుగా ఆయన కాంగ్రెసు ప్రభు త్వాలలో ఉన్నత పదవులను నిర్వహించారు. అంతకు పూర్వం ఒక దశాబ్దానికి పైగా ఆయన బ్రిటిష్ ప్రభుత్వంలో డిప్యూటీ కలె క్టర్‌గా పనిచేశారు. ఒకప్పుడు ఆయన నెహ్రూ ప్రతికూలవర్గంలో వున్న కొంత కాలం ఆయనకు యిష్టుడు కూడా అందు వల్లనే. 1954 లో శ్రీ నెహ్రూ విశ్రాంతి తీసుకోదలచినప్పుడు శ్రీ దేశాయ్ తాత్కా లిక ప్రధాని కాగలన్న వార్తలుపచ్చాయి మొ త్తంమీద అప్పటి నుంచి శ్రీ దేశాయ్ వృద్ధి "ప్రైమ్ మినిస్టర్ హౌస్"పైనే వుంది.

తాను అద్భుతమైన గాంధేయ వాదినని, "అహింసా"కో కలుషితమైన నేటికాంగ్రెసులో తానే నీతివంతుడనని ఆయనభావన. రాజాజీ వలె తాను కూడా పటిష్టమైన పరిపాలనను ప్రసాదించగలనని ఆయన ధీమా

శ్రీ దేశాయ్ క్రమశిక్షణాబద్ధుడైన సైని కునివంటి వాడు ఎంత విశేష కలిగిన, దానిలోనే ఆలోచనాన్ని తొంగి చూడగల మనోస్థైర్యం ఆయన సొమ్ము.

అతి పేదకుటుంబంలో జన్మించి, బాల్యంలో దారిద్ర్యం అనుభవించడంవల్ల ఆయనలో సహజంగానే నిరాడంబరత్వం, విశుద్ధజీవనంపట్ల ఆసక్తి ఏర్పడ్డాయి. మద్య నిషేధంపట్ల ఆయనకు అవధుల్లేని ఆసక్తి. మద్య, ధూమ పానాలకు ఆయన దూరంగా వుంటారు.

పట్టుదలకు శ్రీ దేశాయ్ పెట్టింది పేరు. చాలా సందర్భాలలో ఆయన తనకు తోచిందే తప్ప ఇతరుల మాట వినరు. ఆయన ప్రధాని కావడానికి కాంగ్రెసులోని హెచ్చుమంది ప్రాతికూల్యం ప్రదర్శించడా నికి ఇదొక కారణం.

తాను పెట్టుబడిదార్ల ఏజెంటునని, తనకు సోషలిజంపట్ల విశ్వాసంలేదని చేయబడు తున్న ఆరోపణలకుగల ప్రభావాన్ని చూడ కాలో, ఆయన తనకు కూడా సోషలిజం పట్ల నమ్మకం కలదని వివరిస్తూ ఇటీవల కొన్ని పత్రికలలో వ్యాసాలు వ్రాశారు. తాను పెట్టుబడిదార్ల ప్రతినిధినన్న ఆరోప ణను ఖండించడానికి కాబోలు. ప్రతిసారి నాయకత్వ ఎన్నికల సందర్భంలో తనకు వ్యతిరేకంగా కొన్ని ప్రముఖ వాణిజ్య సంస్థలు పని చేస్తున్నవని ఆయన అంటూ వుంటారు.

శ్రీ దేశాయ్ మితభాషి అయినా, మృదుభాషే కాని, వక్రసంకల్పుడు కూడా. ఆయనవాస్త వికవాది అయిన రాజకీయవేత్తేగాని ఒక్కొ క్కప్పుడు ఆ వాస్తవికవాదం వెర్రితలలు వేస్తుం మొ దలకింది మారుతుంది.

ఆయన అదర్శాలు కొన్నింటితో చాలా మంది ఏకీభవించకపోవచ్చు, కాని ఆయన నిజాయితీని, పరిపాలనా దక్షతను కాదనడా నికి వీలులేదు. వివిధ పక్షుత్వశాఖల నిర్వ హణలోను ఆయనకు అపారమైన అనుభవం వుంది. ఆయన విస్తృతంగా ప్రపంచ పర్య టన చేశారు.

పొడుగ్గా, సన్నగా, ఎప్పుడూ చిరునవ్వు చిందిస్తూవుండే శ్రీ దేశాయ్ చూస్తే ఆయనకు 72 సంవత్సరాలని నమ్మడం కష్టం. ఆయనకు అటలంటే ముఖ్యంగా హాకీ, క్రికెట్ లంటే చాలా ఇష్టం. "బ్రిడ్జి" బాగా ఆడతారు. భారతీయ శాస్త్రీయ సంగీతమంటే ఆయనకు మోజు.

మొన్న భువనేశ్వర్ సభలో ఎట్టుదల కోసం శ్రీమతి ఇందిర ప్రసంగిస్తూ రాతి దెబ్బలవల్ల గాయపడినట్లే శ్రీ దేశాయ్‌కూడా 1955లో అహమ్మదాబాద్ సభలో ప్రసంగిస్తూ రాతిదెబ్బ తినడం జరిగింది.

శ్రీ దేశాయ్‌కి ఒక్కడే కుమారుడు- కాంతిదేశాయ్ ఒక్కతే కుమార్తె.

తనవలెనే స్వతంత్ర ప్రవృత్తి, సడి లింపులేని పట్టుదలవున్న శ్రీమతి ఇందిరా గాంధితో ఆయన ఎలా నెగుకురాగలరో చూద్దాం.

—టి

బీహార్‌ల్ మంచినీటికి కొరత

ఏర్పడే ప్రమాదం వున్నదని జయప్రకాశ్ హెచ్చరిక

బొంబాయి, మార్చి 15— బీహార్‌లో అనావృష్టి విషమరూపం ధరించి వేసవిలో తాగేనీరు కూడా లభించక, అక్కడి క్షామం ఏర్పడే ప్రమాదం వున్నదని సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశనారాయణ్ హెచ్చరించారు.

బీహార్‌లో కొని బావులు ఎండిపోయా యని, నీరు లభ్యమయ్యేచోట కూడా అది బురదనీటిక్రింద మారిపోయిందని అయన తెలియజేశారు.

ప్రెస్ గిల్డ్ శ్రీ జయప్రకాశ్ నారాయ ణ్‌ను సన్మానించింది.

ఆ సన్మానసభలో ప్రసంగిస్తూ శ్రీ జయ ప్రకాశ్ నారాయణ్, సైన వేర్కొన్న పరిస్థి తులవల్ల బీహార్‌లోని ప్రజలు నదీతీరాలలో నివసి, నవలసి రావచ్చునని. ఈ కారణంగా పెద్ద ఎత్తున వలసలు పోవడం జరిగే ప్రమా దంవున్నదని అయన వివరించారు.

బీహార్‌లోని 17 జిల్లాలలోను 14 జిల్లా లలో క్షామం ఏర్పడిందని. ఈ పరిస్థితిలో ఇంతవరకు మార్పులేదని కొన్ని జిల్లాలలో పరిస్థితి మరీ విషమంగా వున్నదని అయన చెప్పారు.

క్రాశ్మీర్ తాత్కాలిక గవర్నర్

ప్రమాణ స్వీకారం

జమ్మూ మార్చి 15— జమ్మూ-కాశ్మీర్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ జానకీ నాథ్ వజీర్ నేటి ఉదయం ఇక్కడ తాత్కా లిక గవర్నర్‌గా ప్రమాణస్వీకారం చేశారు.

ఇప్పటివరకు గవర్నర్‌గావున్న డాక్టర్ కరణ్‌సింగ్ కేంద్ర మంత్రిగా నియమితు లైనందున శ్రీ వజీర్ ఈ పదవిని స్వీక రించవలసి వచ్చింది

అయనచేత సెకండ్ జడ్జి మున్షా పజల్ అలీ ప్రమాణస్వీకారం చేయించారు.

ప్రధాని శాశ్వత నివాస భవనం

కొత్త ప్రతిపాదన పరిశీలన

న్యూఢిల్లీ మార్చి 15— ప్రస్తుత కేంద్ర మాజీ మంత్రి శ్రీ సంజీవయ్య నివసిస్తున్న ప్రభుత్వ గృహాన్ని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి శాశ్వత అధికార నివాస భవనంగా మారా లనే ప్రతిపాదన పరిశీలనలో వున్న దని తెలుస్తున్నది

శ్రీ సంజీవయ్య రాజ్యసభ సభ్యునిగా మరొక నివాసభవనానికి మారగలరు

ఈ భవనం మెయిన్ రోడ్డుకు దూరంగా వుండడం, విశాలమైన కాంపౌండ్ వుండడం దృష్ట్యా ప్రధాని నివాసభవనానికి తగినదిగా భావించారని తెలుస్తున్నది.

ఈ ప్రతిపాదనను ఆమోదించినట్లయితే ఆ భవనంలో తగిన మార్పులు చేయడం జరగగలదు

ప్రస్తుతం శ్రీమతి ఇందిరా గాంధి సఫ్ దర్‌జంగ్ రోడ్‌లో భవనంలో వుంటు న్నారు.

ఉప ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ స్వర్గీయ శాస్త్రి నివసించే భవనంలో వుండవచు నని అంటున్నారు.

వైద్య విద్యార్థులు

స్టయిపెండ్‌లను పెంచాలని కోరుతూ ఆందోళన

హైదరాబాద్, మార్చి 15 — నెలసరి స్టైయిపెండ్‌లను పెంచాలనికోరుతూ ఆందో ళన చేయడానికి హౌస్ సర్జన్లు, పోస్టు గ్రాడ్యుయేట్ వైద్య విద్యార్థుల సంయుక్త కార్యావరణ సమితి ఏర్పాటు చేయబడినది.

150 రూపాయల నుంచి 250 రూపాయల వరకున్నస్టైయిపెండ్ పెంచాలని హౌస్‌సర్జన్లు, 300రూపాయలస్టైయిపెండ్ ఇవ్వాలని పోస్టు గ్రాడ్యుయేట్ విద్యార్థులు కోరుతున్నారు.

సంయుక్త కార్యావరణ సమితి కన్వీ నర్‌లు డాక్టర్ ఎ. గోపాల్ కిషన్ డాక్టర్ జె మోహన్‌రెడ్డిలు.

జనవాక్యం

బద్వేలులో అగ్నిమాపక కేంద్రం అవశ్యకత

బద్వేలు, పది వేల జనాభా కలిగిన తాలూకా ముఖ్య పట్టణం బద్వేలు తాలూకా కడప, ప్రొద్దుటూరు, నెల్లూరు, కర్నూలు పట్టణాలకు మధ్య లోవున్నది. బద్వేలు సమితి కార్యాలయం దాదాపు ఎనిమిది వేల జనాభా కలిగిన పోరుమామిళ్ళలో వున్నది అలాం కాలో అగ్ని ప్రమాదాలు ఎక్కువగా జరుగు తుంటాయి. అగ్నిమాపక కేంద్రం లేక పోవడంలో అగ్నిప్రమాదాల నుంచి పూరి పాకలను రక్షించడం వీలకు అసాధ్యమై పోతున్నది

తాలూకాలోని మారుమూల గ్రామాలలో అగ్నిప్రమాదం సంభవించినప్పుడు అగ్ని మాపక దళం వారికి తెలుపవలెనంటే 50 మైళ్ళ దూరంలోవున్న కడపకు తెలుపవలసి వుంటుంది. తెలిపినప్పటికి ఈ వేసవిలో యంత్రాలు కేంద్రంలోనే వుండి ఇంత దూరం రావడం కూడా అసంభవం. గత సంవత్సరంలో ఈ తాలూకాలో దాదాపు 15 అగ్నిప్రమాదాలు సంభవించి లక్షల విలువ చేసే ఆస్తికి నష్టం జరిగినది. ప్రమాదాల సంఖ్య ఇంకా ఎక్కువగావున్నప్పటికి పెక్కు సారి మాత్రమే అగ్నిమాపక యంత్రాలు రావడం జరిగినది అదియూ ఆ గ్రామం సగం కాటబోయిన తర్వాతనే

కడప, కర్నూలుకు సరిహద్దు తాలూకా అయినందువల్ల వల్లా కార్యనిర్వాహణం నుంచి దాదాపు 70 మైళ్ళ ప్రాంతంవరకు ఈ తాలూకా సరిహద్దు గ్రామాలు వున్నాయి.

గత ఏడాదిలో జరిగిన నష్టాలను దృష్టిలో వుంచుకొని వెంటనే బద్వేలు పట్టణంలో అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటుచేయవలసి నదిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను

జి అబ్దుల్ ఖాదర్,
సహాయ కార్యదర్శి, కడపజిల్లా యువజన సంఘం.

ఉపాధ్యాయేతర సిబ్బందికి కరవుభత్యం సమస్య

ఉపాధ్యాయులు, ఉద్యోగుల ఐక్య సమ్మేళనంలో కరవు భత్యమును హెచ్చిస్తూ జారీ చేసిన ప్రభుత్వపు ఉత్తరువులో ప్రభు త్వోద్యోగులను, ప్రయివేటు సంస్థలలో పని చేసే ఉద్యోగులను, సాంకేతిక సంస

రాజస్థాన్ విషయమై ప్రతిపక్షాలకు డాక్టర్ రాధాకృష్ణన్ హామీ

సాధారణ పరిస్థితులు నెలకొన్న వెంటనే రాష్ట్రపతిపాలన రద్దుకాగలదని స్పష్టీకరణ

తనను కలుసుకొన్న 93 మంది ఎం.ఎల్.ఎ. లకు వాగ్దానం

న్యూఢిల్లీ, మార్చి 15—

రాజస్థాన్‌లో రాష్ట్రపతి పాలనను రద్దుచేయవలసినదిగా ప్రతిపక్ష నాయకులు నేడు డాక్టర్ రాధాకృష్ణన్‌ను, ప్రధానిని కలుసుకొని అభ్యర్థించారు.

రాజస్థాన్ అసెంబ్లీలో మెజారిటీ సభ్యులు 93 మంది కూడా రాష్ట్రపతిని కలుసుకున్నారు.

సాధారణ పరిస్థితి ఏర్పడడంతోనే రాజ్యాంగం పునరుద్ధరించడం జరగగలదని రాష్ట్రపతి హామీ నిచ్చారు.

రాష్ట్రపతిని నేడు కలుసుకొన్న ప్రతిపక్ష నాయకులలో మహారాణి గాయత్రీదేవి, శ్రీ భూపేష్‌గుప్తా, నుహారాన్ లక్ష్మణ్ సింగ్, వాజ్‌పాయ్ వున్నారు.

ప్రతిపక్షాలు ప్రభుత్వం ఏర్పాటుచేసే మెజారిటీ వున్నట్టువారు సమర్పించిన మెమొరాండంలో పేర్కొనారు.

రాజస్థాన్ అసెంబ్లీ పనిచేయడానికి ముందు రాష్ట్రంలో సాధారణ పరిస్థితి వున్నదని రాష్ట్రపతి ప్రతిపక్ష నాయకులకు తెలిపారు.

ప్రస్తుతం రాజస్థాన్‌లో వున్న కేంద్ర ప్రభుత్వం అధికారులు పరిస్థితిని పరిశీలిస్తున్నారని, ప్రశాంత పరిస్థితి నెలకొనడంతో సాధారణ రాజ్యాంగ పద్ధతులు అమలుజరగగలవని రాష్ట్రపతి హామీ నిచ్చారు.

తనతోపాటు రాష్ట్ర శాసనసభలో మెజారిటీ సభ్యులు 93 మంది కూడా వచ్చారని ప్రతిపక్షాల నాయకులు రాష్ట్రపతికి తెలియజేశారు.

ప్రక్కగదిలో వున్న 93 మందిని రాష్ట్రపతి కలుసుకొన్నారు.

రాష్ట్రపతితోపాటు కేంద్ర హోంమంత్రి శ్రీ వై. బి. చవాన్ కూడావున్నాడు.

ప్రతిపక్షనాయకులతో శ్రీ చవాన్ సంప్రదింపులు జరిపారు.

రాష్ట్రపతి భవనానికి రాజస్థాన్ ఎం. ఎల్. ఎ. ల యాత్ర

మూడు బస్సులలో రాజస్థాన్ అసెంబ్లీలోని 93 మంది సభ్యులు నేటి ఉదయం రాష్ట్రపతి భవనంవద్దకు వచ్చారు.

రాష్ట్రపతివద్దకు ఎం.ఎల్.ఎ. లు వచ్చి మంత్రివర్గం ఏర్పాటుచేసే అవకాశంయివ్వవలసినదిగా కోరడం ఇదే ప్రథమం. రాజస్థాన్ గవర్నరును కూడా తొలగించవలసినదిగా వారు రాష్ట్రపతిని కోరారు.

రాష్ట్రపతి రాజస్థాన్ అసెంబ్లీ సభ్యులను కలుసుకున్న తరువాత హోం మంత్రితో" శ్రీచవాన్. 93 మంది సభ్యులు ఇక్కడ వున్నారు."

"మంత్రివర్గం ఏర్పాటు చేసే అవకాశం కావాలని వారు కోరుతున్నారు." అని రాష్ట్రపతి అన్నారు. ఈ విషయం విని వారా? అని కూడా ఆయన ప్రశ్నించారు.

దానిపై మహారావల్ వ్యాఖ్యానిస్తూ "విభజనాయితంగా వ్యవహరించడం శ్రేయస్కరమని శ్రీ చవాన్ భావించారు" అని అన్నారు.

కాంగ్రెసు టిక్కెట్టుపై ఎన్నికయిన శ్రీ జగన్నాథ్ నిన్నరాత్రి సంయుక్త దళంలో చేరడంతో కాంగ్రెసు బలం 86 కు తగ్గిపోయి, ప్రతిపక్షాల బలం 93 కు పెరిగినది. రాజస్థాన్ అసెంబ్లీలో మొత్తం 183 మంది సభ్యులున్నారు.

రెండు అసెంబ్లీ నియోజక వర్గాలనుంచి ఎన్నికయి ఒక సభ్యుడు ఒకదానికి రాజీనామా యిచ్చారు.

రాజస్థాన్‌లో రాష్ట్రపతి పాలన

శ్రీ తెన్నేటి ఖండన

హైదరాబాద్, మార్చి 14—పార్లమెంటు సభ్యులు శ్రీ తెన్నేటి విశ్వనాథం రాజస్థాన్‌లో రాష్ట్రపతి పాలనను ప్రవేశపెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తూ, కాంగ్రెసుపార్టీకి మెజారిటీలేని రాష్ట్రాల విషయంలో అద్యతన భావిలో కేంద్రప్రభుత్వం ఏమిచేయనున్నదో దీనివల్ల తెలుస్తున్నదని నేడు తెలియజేశారు.

ఆంధ్రలో కాంగ్రెసుకు చెందిన ఒక మునిసిపల్ చైర్మన్ తనకు మెజారిటీ బలం లేదని భయపడినప్పుడు మునిసిపాలిటీని రద్దుచేయాలని ప్రభుత్వాన్ని కోరడం, దాన్ని ప్రభుత్వం ఆమోదించడానికి, రాజస్థాన్ ముఖ్యమంత్రి చర్యకు తేడా లేదని ఆయన వివరించారు.

రాజస్థాన్‌లో రాష్ట్రపతి పాలనను ప్రవేశపెట్టడాన్ని దేశంలో ప్రతి ఒక్కడు ఖండించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

శ్రీ విశ్వనాథం నేడు ఢిల్లీ వెళ్ళారు.

మరచిపోని పాత అలవాటు

మద్రాసు, మార్చి 15— పాత అలవాట్లను ఒక్కసారిగా మార్చుకొనడం చాలా కష్టమే. ఈ విషయం లోగడ కాంగ్రెసు ఎత్తుత్వంలో మాజీమంత్రి శ్రీ జి భువరహమన్ పట్ల అక్షరాల నిజమయింది

కొత్త సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవానికి నేడు అసెంబ్లీ సమావేశం ఏర్పాటు చేయబడింది. శ్రీ భువరహమన్ తన పాత అలవాటు ప్రకారం వచ్చి ప్రభుత్వోద్యోగులకు మంత్రులకు ఏర్పాటు చేయబడిన ప్రదేశంలో ఆసీనులయ్యారు ఆయన తన పాత అలవాటువకారం ఆ స్థానంలో కూర్చొనగా చూచిన కొత్త సభ్యులు ఘొల్లున నవ్వారు.

దీనితో శ్రీ భువరహమన్ తన తప్పిదాన్ని తెలుసుకొని లేచి కాంగ్రెసు వర్గం కూర్చున్న చోటికి వెళ్ళారు.

కేరళకు బియ్యం సరఫరా

శ్రీ బ్రహ్మానందరెడ్డి హామీ

హైదరాబాద్, మార్చి 15— బియ్యం కొరతగల కేరళ రాష్ట్రానికి "మానవపూర్వకమైన సహాయం ఎల్లప్పుడూ" వుంటుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు హామీనిచ్చారు.

బియ్యం సరఫరాలకు సంబంధించి తనకు వ్రాసిన కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ అభిప్రాయం ఏమిటో తనకు తెలియదని ఆయన విలేకరులతో చెప్పారు.

పైళ్ళ గుట్టను చూపుతూ శ్రీ బ్రహ్మానందరెడ్డి తాను ఢిల్లీ వెళ్ళివున్నందున ఇంకా కాగితాలను చూడలేదని తెలియజేశారు

సరఫరాలు ఏ మేరకు చేయగలమో చూడవలసి కూడా వున్నదని, అయితే బియ్యం సరఫరాల విషయంలో కేరళకు తోడ్పడాలని తన ప్రభుత్వం ఎల్లప్పుడూ కోరుకూనే వుంటుందని ఆయన వక్కాణించారు.

ఢిల్లీలో వివిధ రాష్ట్రాల హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తుల సమావేశం సందర్భంలో రాష్ట్రపతి రాధాకృష్ణన్ వారికి విందు చేశారు

పి. ఎల్. 480 నిధుల నుంచి 288.4 కోట్ల ఋణసహాయం

ఒప్పందంపై న్యూఢిల్లీలో సంతకాలు

న్యూఢిల్లీ, మార్చి 14—

పి.ఎల్ 480 నిధులనుంచి భారత దేశానికి 288 4 కోట్ల రూపాయల ఋణ సహాయం కల్పించే ఒప్పందంపై నేడు ఇండియా, అమెరికా ప్రభుత్వాల మధ్య ఇక్కడ సంతకాలు జరిగాయి

ఆర్థిక మంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ ఎస్. జగన్నాథ్, అంతర్జాతీయ అభివృద్ధి (భారత దేశానికి అమెరికా సహాయ సంస్థ) డైరెక్టర్ మంత్రి అయిన డాక్టర్ జాన్ పి. లెవిస్ ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు.

పి.ఎల్. 480 (శాంతికోసం ఆహారం) కార్యక్రమం ఒకటవ నిబంధన కింద ఇండియా, అమెరికా చేయనున్న ఆహార పదార్థాలు, ప్రత్తి మొదలగువానికి రూపాయలలో విలువను చెల్లిస్తుంది

1965 సెప్టెంబర్, 1966మే కాలంమధ్య చేసుకొన్న అయిదు పి. ఎల్ 480 అనుబంధపు ఒప్పందాలకింద సరఫరాచేసిన ఈ వ్యవసాయ వస్తువుల అమ్మకం నుంచి వచ్చిన రూపాయల చెల్లింపుకు సంబంధించి నేటి ఒప్పందం జరిగింది.

ఈ అనుబంధపు ఒప్పందాల ప్రకారం అమ్మకాలలో 75 శాతం వరకు అమెరికా ఇండియా ప్రభుత్వానికి ఋణంగా ఇస్తుంది. నేటి ఒప్పందం ఈ సదుపాయాన్ని అమలు పరుస్తుంది.

పి. ఎల్. 480 నుంచి రూపాయలలో ఇవ్వబడే ఈ ఋణాలను 40 సంవత్సరాల కాలంలో తిరిగి చెల్లిస్తూ జరగవలె.

మొదటి పది సంవత్సరాల వరకు మూడుశాతం సంవత్సరానికి ఒక రూపాయి, మిగిలిన 30 సంవత్సరాలకు 2½ రూపాయలు వడ్డీలేనిది ఇండియా చెల్లిస్తుంది.

పది సంవత్సరాల కాలంలో అసలు చెల్లింపు వుండదు. అమెరికా ఇండియారూపాయి అడ్వాన్సుగా ఇస్తున్న డాలర్ ఋణాలకు వర్తించే షరతులే దీనికి కూడా వర్తిస్తాయి

ఎడేళ్ళ తర్వాత అసలులో చెల్లింపులు ప్రతి ఆరు నెలలకు వుంటాయి. చాయిదాలను క్రమాభివృద్ధిస్థాయిలో నిర్ణయించారు

1977 మార్చిలో చెల్లింపవలసి వున్న మొదటి వాయిదా మొత్తం 15 లక్షల రూపాయలు 30 సంవత్సరాల తర్వాత చెల్లించుతుది వాయిదా 9 3 కోట్ల రూపాయలు వుంటుంది.

ఈ ఋణాలను ఇండియా రూపాయలలోగాని, లేక ఇండియా ఇష్ట ప్రకారం, అమెరికా డాలర్లలోగాను చెల్లిస్తాడు.

ఉభయ ప్రభుత్వాలు అంగీరించిన అర్థికాభివృద్ధి ఏకకాలకోసం ఈ ఋణాన్ని ఇండియా వినియోగిస్తుంది,

ఇద్దరు రాజ్యసభ సభ్యుల రాజీనామా

లోకసభకు ఎన్నికైన ఫలితంగా

న్యూఢిల్లీ, మార్చి 14— కేంద్ర పాలిత ప్రాంతమైన తిరువరూర్, కేరళ రాష్ట్రం నుంచి లోకసభకు ఎన్నికైన శ్రీయుతులు తరిత మోహన్‌దాస్ గుప్త, ఎం. ఎస్. గోవిందన్ నాయర్ రాజ్యసభలోని తమ సభ్యత్వాలకు రాజీనామా ఇచ్చారు. మార్చి రెండు మూడు తేదీల నుంచి ఈ రాజీనామాలు అమలులోకి వస్తాయి.

(మిగతా 6 వ కాలంలో)

"పాకిస్తాన్‌తో నిర్నిబంధంగా చర్చలకు ఇప్పటికీ సిద్ధమే"

ఇండియా విధానంలో ఎట్టిమార్పు లేదని విదేశాంగమంత్రి శ్రీ చాగ్లా పునరుద్ఘాటన

న్యూఢిల్లీ, మార్చి 14—

పాకిస్తాన్‌తో ముందుగా ఎట్టి షరతులు లేకుండా ఏ సమస్యపైన అయినా ఎక్కడైనా చర్చించడానికి ఇండియా సిద్ధంగా వున్నదని భారత విదేశాంగ మంత్రి శ్రీ ఎం సి. చాగ్లా నేడు పునరుద్ఘాటించారు.

తిరిగి విదేశాంగ మంత్రిపదవి స్వీకరించిన శ్రీ చాగ్లా పి. టి. ఐ. వి లేకరికి ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఎప్పుడైనా, ఎక్కడైనా, ఏ స్థాయిలోనైనా ముందుగా ఎట్టి షరతులు లేకుండా చర్చలు జరపడానికి ఇండియా సిద్ధంగా వున్నదని చెప్పారు,

తాష్కెంట్ ఒప్పందం ఉభయ దేశాలకు ప్రయోజనకారి కాబట్టి దాన్ని పూర్తిగా అమలుజరపడానికి ఇండియా ఆసక్తి చూపుతున్నదన్న విషయాన్ని పాకిస్తాన్ గుర్తించాలని శ్రీ చాగ్లా పేర్కొన్నారు.

ఇండియాలో కొత్త ప్రభుత్వం ఏర్పాటును గురించి పాకిస్తాన్ ఎదురుచూస్తూ వుండవచ్చునని చెబుతూ శ్రీ చాగ్లా ఇలా అన్నారు.

"ఇప్పుడు కొత్త ప్రభుత్వం ఏర్పడింది. అయినా మన మౌలికవిధానంలో ఎట్టిమార్పు లేదు. పాకిస్తాన్ తన వైఖరిని మారుకొని ఉభయదేశాల ప్రజలకు ప్రయోజనకారి కాగల పద్ధతిగా సమస్యలపై చర్చలు అంగీకరించ గలదని నేను ఆశిస్తున్నాను."

తాష్కెంట్ ఒప్పందాన్ని అమలుపరచాలన్న విధానాన్ని ఇండియా కొనసాగిస్తుందని ఆయన అన్నారు.

పాకిస్తాన్ స్నేహభావాన్ని నర్దుబాటు వైఖరిని అవలంబించిన పక్షంలో పొక్కు సమస్యలు పరిష్కారం కాగల అవకాశాలు వున్నవని ఆయన అన్నారు.

దౌత్యవర్గాల భావన

శ్రీమతి ఇందిరాగాంధి తిరిగి ప్రధానిగా ఎన్నిక ఫలితంగా ఇండియా విధానాలలో మార్పు వచ్చే సూచనలు తనకు కానరావడంలేదని ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ చేసిన వ్యాఖ్య వ్యర్థమైనదని శ్రీ చాగ్లా పై ప్రకటన చేసినట్టు దౌత్య పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

భారత-చైనా సరిహద్దు వివాదం

భారత-చైనా సరిహద్దు వివాదం విషయంలో ఇండియా వైఖరిలో ఎట్టిమార్పు లేదని ఆయన అన్నారు.

ఈ వివాద పరిష్కారానికి ఎట్టిసూచన చేసినా దానిక తగినట్టుగా వ్యవహరించడానికి ఇండియా సిద్ధంగా వున్నదని శ్రీ చాగ్లా అన్నారు. అయితే ప్రస్తుతం చైనా ధోరణి మారే సూచనలు లేవని, ఇప్పటికీ బెదరింపు వైఖరినే పికింగ్ అవలంబిస్తున్నదని శ్రీ చాగ్లా విమర్శించారు.

ఈ సమస్యపై శ్రీ చాగ్లా ఇంకా ఇలా అన్నారు:

"చైనాలో సిద్ధాంత రీత్యా ఇండియాకు ఎట్టి తగాదా లేదు. మనకు శాంతియుత సహజీవనంపై విశ్వాసం వుంది. తన కిష్టం వచ్చిన రీతిలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోనే హక్కు చైనాకు వున్నది. మనకు సంబంధించినవెల్లా భారత భూభాగంలో కొంత చైనా ఆక్రమణలో వున్నదన్న విషయం మాత్రమే.

"ఇండియా ఇటీవల కాలంలో పెక్కు దేశాలతో ద్వైపాక్షిక ఒప్పందాలు చేసుకున్నది, చైనాతో ఇట్టి విధానాన్ని అవలంబించాలన్నదే మా లక్ష్యం."

సరిహద్దు గుర్తింపు విషయంలో బర్మా, ఇండియాల మధ్య ఇటీవలనే ఒక ఒప్పందం కుదిరినదని అయన అన్నాడు ఇవి రెండు దేశాలమధ్య స్నేహ సంబంధాలను మరింత పటిష్టం చేయగలదన్న ఆశాభావాన్ని అయన వెలిబుచ్చారు.

విదేశాలనుంచి అర్థిక సహాయం

రానున్న మాసాలలో ఎదుర్కొనవలసిన ప్రధాన సమస్య విదేశ అర్థిక, ఆహార సహాయానికి సంబంధించినదేనని శ్రీ చాగ్లా అన్నారు.

ఆహారం విషయంలో 1971 నాటికి దేశం స్వయంసమృద్ధిని సాధించగలదని, అప్పటివరకు మన వనరులతోనే విదేశ సహాయాన్ని సమకూర్చుకొనడానికి అయ శక్తులా కృషి చేయవలసి వున్నదని శ్రీ చాగ్లా అన్నారు.

దొంగతనంగా ధాన్యం రవాణా

లారీపట్టివేత

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 15 — కడూరులు జిల్లా నుంచి అనంతపురంకు పర్మిట్ లేకుండా 90 బస్తాల ధాన్యాన్ని దొంగతనంగా చేరవేస్తున్న ఒక లారీని నేర పరిశోధకశాఖ వారు గత గురువారంనాడు పట్టుకొని స్వాధీనం చేసుకొన్నారు.

ఈ నేర పరిశోధక బృందానికి పోలీసు డిప్యూటీ సూపరింటెండెంట్ నేతృత్వం వహించారు.

స్వాధీనం చేసుకొన్న ధాన్యం విలువ మూడువేల రూపాయలని అంచనా.

(6 వ కాలం తరువాయి)

ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం పార్లమెంటు స్థానంనుంచి లోకసభకు ఎన్నికైన శ్రీ గౌతు లచ్చన్న తన లోకసభ సభ్యత్వానికి రాజీనామా ఇచ్చారు. ఈ రాజీనామా మార్చి అరవ తేదీ నుంచి అమలులోకి వచ్చింది.

శ్రీ లచ్చన రాష్ట్ర శాసన సభకు కూడా ఎన్నికయ్యారు.

రాష్ట్రంలో భూగర్భజలాల సర్వేకు 35 కోట్ల మేరకు ప్రపంచం బ్యాంకు సహాయం

-- వ్యవసాయ మంత్రి శ్రీ తిమ్మారెడ్డి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 13—

ఆంధ్రప్రదేశ్‌లో భూగర్భ జలాల విషయంలో సర్వేకు 35 కోట్ల రూపాయల మేరకు సహాయం చేయడానికి ప్రపంచం బ్యాంకు తన సంసిద్ధతను తెలియజేసినదని వ్యవసాయ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి నేడిక్కడ ప్రకటించారు

రాష్ట్రంలో ద్రాక్షతోటల పెంపకందార్ల సమావేశంలో ప్రసంగిస్తూ భూగర్భ జలాల సర్వేకు ఎక్కువకాలము రూపొందించే విషయమై చెన్నపట్నం సెక్రటరీ శ్రీ జి. ఎ. నరసింహారావుతో తాను చర్చలు జరిపానని ఆయన చెప్పారు.

మంత్రి పదవి స్వీకరించిన తర్వాత మొట్టమొదటి సారిగా ప్రసంగిస్తూ ప్రభుత్వ శాఖలను ఆయన విశదంగా విమర్శించారు

కొన్ని సందర్భాలలో లక్ష్య సాధనంగా సమస్యలను ప్రభుత్వ శాఖలు, చాలా లేటుగా తీసుకొంటాయని శ్రీ తిమ్మారెడ్డి విమర్శించారు. "వారి ఎన్ని ప్రమాణాలు పోల్చవచ్చు మనకు పడేళ్ళ కాలం వారికి ఒక నెల రోజులతో సమానం" అని ఆయన చమత్కరించారు

ఎడుపులవంటి వ్యవసాయానికి పనికి వచ్చే వస్తువుల పంపిణీని ప్రభుత్వ శాఖల నుంచి వేరుచేయాలని అయన అన్నారు. ఈ దాన్యతను నీరుకరించడానికి తాను లేదు రూపాని కూడా శ్రీ తిమ్మారెడ్డి సూచించారు

ఆయన తన ప్రసంగంలో ఎక్కువ భాగాన్ని ప్రభుత్వ శాఖలను విమర్శించడానికి వినియోగించారు. ఈ శాఖలు పనిని న్యాయం లేకుండా వ్యవహరిస్తున్నవని ఆయన అన్నారు.

సరకుల ప్రమాణాలు పడిపోతున్నవని ఈ విషయంలో ఉత్పత్తిదారులు ప్రజల సంక్షేమాన్ని ఖాతరు చేయడంలేదని ఆయన విమర్శించారు.

ఎరువుల ఉత్పత్తిదారులు ఆంధ్ర రైతుల ప్రయోజనాలను విస్మరిస్తున్నారని కూడా శ్రీ తిమ్మారెడ్డి చెప్పారు.

పశ్చిమబెంగాల్‌లో ఉత్పత్తి అయిన "ఆమోఘన్" ఆంధ్రలోకంటే మద్రాసులో పరిపక్వ దశకు రావడంవల్ల అయిన ఆశ్చర్యం ప్రకటించారు.

ఆంధ్రప్రదేశ్‌లో ద్రాక్షరసం ఫ్యాక్టరీ నెలకొల్పడానికి మైసూరు నుంచి వచ్చిన ఉత్సాహవంతులైన రైతుల ప్రయోజనాలను నిర్లక్ష్యం చేస్తూ ఒక పెద్ద సంస్థకు ప్రభుత్వం లైసెన్సు ఇచ్చిన ఉదంతాన్ని కూడా ఆయన వివరించారు

ద్రాక్షతోటల పెంపకాన్ని చేపట్టిన విద్యార్థులు వంటి పెట్టుబడిదారులు దాతృత్వ భావంతో రాష్ట్రంలోని పేద రైతుల సహాయార్థం ముందుకు రావలసిందిగా శ్రీ తిమ్మారెడ్డి విజ్ఞప్తి చేశారు.

అక్కడక్కడ స్మశానములు, దేవాలయాలు కట్టించినట్లుగానే వారు ఆ కార్యాన్నికూడా చేపట్టగలరని, బహుశా ఎవరిలో తమపట్ల గల దురభిప్రాయాన్ని పోగొట్టుకొనడానికి వారు ఇలా చేయవచ్చునని ఆయన సూచించారు.

రాష్ట్రంలో ద్రాక్షతోటలను పెంచేవారికి సర్వ సహకారం ఇవ్వగలమని ఆయన హామీ నిచ్చారు.

అంతకు ముందు వ్యవసాయశాఖ డైరెక్టరు డాక్టరు టి. పి. రెడ్డి సాంకేతం చెప్పారు. ధనవంతులకు "హాబీ"గా వ్రుండే ద్రాక్షతోటల పెంపకంవల్ల రాష్ట్రంలో వ్యాపార సరళిలో వృద్ధి చెందినదని ఆయన చెప్పారు.

ద్రాక్ష ఉత్పత్తిదార్ల సంఘం అధ్యక్షుడు శ్రీ కె. ఎల్. కర్తారాసింగ్ కూడా ప్రసంగించారు.

ద్రాక్షతోటల పెంపకంలోగల ఇబ్బందులను వివరిస్తూ కొందరు ద్రాక్షతోటల యజమానులు కూడా ప్రసంగించారు.

ద్రాక్ష ప్రాసెసింగ్, మార్కెటింగ్ నిర్వహణకు లోటం పెంపకందారులు సహకార సంఘాలుగా ఏర్పడాలని ఒక ద్రాక్షతోట యజమాని శ్రీ లక్ష్మీపతి సూచిస్తూ వందన సమర్పణ చేశారు.

మే 7 వ తేదీన రాష్ట్రపతి ఎన్నిక

ఏప్రిల్ 16 వరకు నామినేషన్‌లదాఖలు

న్యూఢిల్లీ, మార్చి 13—రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నికకు నామినేషన్‌లు దాఖలు చేయవలసినదిగా కోరుతూ ఏప్రిల్ 16 వ తేదీన ఎలెక్షన్ కమిషన్ ఒక ప్రకటన చేయగలదని అనుకుంటున్నారు.

నామినేషన్‌ల స్వీకారానికి ఆఖరు తేదీ ఏప్రిల్, 16. నామినేషన్‌ల పరిశీలన 18. అభ్యర్థుల ఉపసంహరణ 21 వ తేదీ లోగా జరగాలి.

పోటీవున్న పక్షంలో పోలింగ్ మే ఏడవ తేదీన జరుగుతుంది.

1957, 1962 లో కూడా ఇదే కార్యక్రమం ప్రకారం ఎన్నికలు జరిగినవి.

రాష్ట్రపతిని పార్లమెంటు ఉభయ సభల సభ్యులు. రాష్ట్ర శాసన సభల సభ్యులు ఎన్నుకుంటారు.

రాష్ట్రపతి పదవీకాల పరిమితి మే 12 వ తేదీలో ముగుస్తుంది

ఉపరాష్ట్రపతిని పార్లమెంటు ఉభయ సభల సంయుక్త సమావేశంలో ఎన్నుకుంటారు.

కేంద్రంలో ఉపమంత్రులు: 16 వ తేదీన ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 14 — కేంద్రంలో ఉపమంత్రుల నియామకాలను 16 వ తేదీన ప్రకటించవచ్చునని అనుకుంటున్నారు.

భద్రాచలం, మార్చి 14 — కూనవరం గిరిజన సమితిలోని గొరిదేవి పీఠగ్రామంలో 1966-67 వ సంవత్సరానికి సూటికి నూరు పాళ్ళు పన్నులు వసూలయినాయి. సర్పంచి శ్రీ సి. మాధవరావు ఉపసర్పంచిని, సభ్యులను, వి. ఎల్. డబ్ల్యు. శ్రీ రామిరెడ్డి అభినందించారు.

పార్లమెంట్‌లో చర్చకురాని ప్రధాన సమస్యలు

సీనియర్ మంత్రులతో ప్రధాని ఇందిర చర్చలు

న్యూఢిల్లీ మార్చి 14— త్వరలో పారంభం కానున్న పార్లమెంటు సమావేశంలో చర్చకు రాగల ప్రధానమైన అంశాలను గురించి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడు సీనియర్ మంత్రులతో చర్చలు జరిపారు.

ఈ సమావేశానికి శ్రీ మురార్జీదేశాయ్, శ్రీ జగ్‌జీవన్‌రామ్, శ్రీ స్వర్ణసింగ్ శ్రీ వై. బి. చవాన్‌లు హాజరైనారు.

ఉన్నత స్థాయిలో 90 నిమిషాలపాటు ఈ చర్చలు జరిగినవి.

విడు స్పీకర్ ఎన్నికను గురించి ప్రధానంగా చర్చించినట్టు అధికార వర్గాల ద్వారా తెలియవచ్చింది.

పుచ్చేర్ల ప్రణాళికకు 12.25 కోట్లను పెట్టుబడిగా నిర్ణయించినట్టు

పుచ్చేర్ల ప్రణాళికకు 12.25 కోట్లను పెట్టుబడిగా నిర్ణయించినట్టు తెలుస్తున్నది.



ఆంధ్రజ్యోతి

సచిత్ర వార పత్రిక

ప్రథమ సంచికలో

పనితాపని

శీర్షికక్రింద పాఠకుల ప్రశ్నలకు సమాధానాలు చెప్పడానికి సుప్రసిద్ధ రచయిత్రి శ్రీమతి ముప్పాళ రంగనాయకమ్మగారు దయతో అంగీకరించారు.

ఈ శీర్షికకు ప్రశ్నలు పంపగోరువారు దయచేసి వాటిని ఈ నెల 20 వ తేదీలోగా మా కార్యాలయానికి పంపవలసిందిగా మనవి చేస్తున్నాము.

పాఠకులకి ఒకసారి ఈ ప్రశ్నలు, ప్రత్యుత్తరాలను ప్రచురించాలని ప్రస్తుతం భావిస్తున్నాము. ఒక్కొక్కవారి ఒక్కొక్క సుప్రసిద్ధ మహిళామణి సమాధానాలు చెప్పడానికి మాతో సహకరించగలరని ఆశిస్తున్నాము. దీనికి సంబంధించిన ప్రకటనలు అవసరాన్నిబట్టి అప్పుడప్పుడు చేస్తూ వుండగలము.

ఎడిటర్

ఆంధ్రజ్యోతి, సచిత్ర వారపత్రిక

పోస్టు బాక్సు నంబరు 334

విజయవాడ — 2.

రాష్ట్రంలో ఆహార ధాన్యాల సేకరణ, పంపిణీలకు ప్రత్యేక సంస్థ ఏర్పాటు

—ప్రభుత్వం పరిశీలిస్తున్నట్టు వార్త

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 15—

ఆహార ధాన్యాల సేకరణ, పంపిణీలకు ప్రభుత్వ ఆహారవాణిజ్య సంస్థ పద్ధతులలో ఒక సంస్థను ఏర్పాటుచేయాలనే ప్రతిపాదనను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పరిశీలిస్తున్నట్టు నేడిక్కడ తెలియవచ్చింది

ప్రస్తుతం రాష్ట్రంలో ఆహార, వాణిజ్య సంస్థ తరఫున మిల్లర్ల ద్వారా ధాన్య సేకరణ జరుగుతున్నది. కాగా పంపిణీ మాత్రం ప్రభుత్వ, ప్రైవేట్ ఏజెన్సీల ద్వారా నిర్వహింపబడుతున్నది.

రాష్ట్ర రెవిన్యూ, సివిల్ సప్లయిస్ శాఖ మంత్రి శ్రీ వి. బి. రాజు ఢిల్లీ నుంచి నేడు తిరిగివచ్చారు

ఆయన అక్కడ ఆహార వాణిజ్య సంస్థ చైర్మన్ శ్రీ ఎస్. పి. సేన్‌తో చర్చలు జరిపారు.

మహారాష్ట్ర అసెంబ్లీ స్పీకర్‌గా శ్రీ భర్దే ఎన్నిక

బొంబాయి, మార్చి 15— మహారాష్ట్ర అసెంబ్లీ స్పీకరుగా శ్రీ టి. ఎస్. భర్దే (కాంగ్రెసు) తిరిగి నేడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

అహ్మద్‌నగర్ జిల్లాలోని పథర్డి నియోజక వర్గం నుంచి శ్రీ భర్దే అసెంబ్లీకి ఎన్నికయ్యారు. స్పీకరు పదవికి అయన ఒక్కరే నామినేషన్‌ను దాఖలు చేయడంవల్ల శ్రీ భర్దే ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ప్రకటించారు.

స్పీకరుగా శ్రీ భర్దే తిరిగి ఎన్నికైనందుకు అసెంబ్లీలోని అన్ని వర్గాలవారు హర్షం ప్రకటించారు.

కేరళ అసెంబ్లీ స్పీకర్‌గా శ్రీ దామోదరన్ పొట్టి ఎన్నిక

త్రివేంద్రం, మార్చి 15— కేరళ అసెంబ్లీ స్పీకర్‌గా శ్రీ డి. దామోదరన్ పొట్టి (ఎస్. ఎస్. పి.) నేడు ఎన్నికయ్యారు.

ఈ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది.

సభ్యుల ప్రమాణ స్వీకారం

అంతకు ముందుగా కేరళ అసెంబ్లీకి ఎన్నికైన 133 మంది సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు.

తాత్కాలిక స్పీకరుగా నియమింపబడిన మితవాదకమ్యూనిస్టుఅధ్యక్షుడు శ్రీపి.రవీంద్రన్ సభకు అధ్యక్షత వహించారు. స్పీకరు ఎన్నిక జరిగేంతవరకు ఆయన స్పీకరు స్థానంలోనే ఆసీనులయ్యాడు.

స్పీకరుగా ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు శ్రీ పొట్టిని ముఖ్యమంత్రి శ్రీ ఇ. ఎం. ఎస్ నంబూద్రిపాద్ నేడు అభినందించారు. తమ విధి నిర్వహణలో కొత్తస్పీకర్ అసెంబ్లీలో అన్నివర్గాలవారిని సంతృప్తిపరచగలరని శ్రీ నంబూద్రిపాద్ అన్నారు.

హైదరాబాద్‌లో స్కూటర్‌తో లారీ ఢీ

ఒకరి మృతి, ముగ్గురకు గాయాలు

("ఆంధ్రజ్యోతి"ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 15—అఫ్జల్‌గంజ్ పంజెన సమీపంలో సాలార్‌జంగ్ మ్యూజియం కొత్త భవనానికి ఎదురుగా గతరాత్రి 11.30 గంటలకు ఒకలారీ స్కూటర్‌ను ఢీకొనగా ఒక వ్యక్తి మరణించాడు. మరి ముగ్గురకుగాయాలు తగిలాయి.

ఎ. నరసింహారెడ్డి, రషీద్‌రజ్వీ, సత్తార్, సయీద్ అబ్దుల్ అలీ అను ఉస్మానియా విద్యార్థులు అజన్నాతోహిరా రోడ్డు నుంచి అఫ్జల్‌గంజ్ పంజెనకు వెళుతుండగా వారు కొత్త మ్యూజియం భవనం దగ్గరకు రాగానే ఒక లారీ స్కూటర్‌ను ఢీకొన్నట్టు తెలుస్తున్నది.

ఉస్మానియా జనరల్ ఆస్పత్రికి తీసుకు వెడుతుండగా నరసింహారెడ్డి దారిలోనే చనిపోయాడు. రషీద్ రజ్వీకి ఒక కాలు తీసివేయవలసి వచ్చింది. మిగిలిన ఇద్దరకు ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స చేస్తున్నారు.

ప్రమాదం జరిగిన పిమ్మట లారీని డ్రయివర్ ఆపకుండా ముందుకు పోయాడని తెలుస్తున్నది. ఈ సమాచారం అందగానే పోలీసులు అక్కడకు వెళ్ళి, డ్రయివర్‌ను పిలిపించి పద్ద అరెస్టుచేశారు.

దొంగతనంగా ధాన్

రాజస్థాన్ సమస్యపై కొత్త లోకసభ చర్చ

ప్రతిపక్షాలు కొంత బాధ్యతాయుతంగా వ్యవహరించ వచ్చునని న్యూఢిల్లీ ఆశ

న్యూఢిల్లీ, మార్చి 15—

కొత్త పార్లమెంటు తొలి సమావేశంలో రాజస్థాన్ లో రాష్ట్రపతి పరిపాలన ప్రవేశపెట్టడం విషయం చర్చకు రావచ్చు. వచ్చే 20 వ తేదీన ప్రతిపక్షాలు ఈ సమస్యను ఉభయ సభలలోను ప్రస్తావనకు తీసుకురావచ్చునని ఇక్కడ పరిశీలకులు భావిస్తున్నారు.

వచ్చే 16వ తేదీ నుంచి 18వ తేదీవరకు నూతన సభ్యుల ప్రమాణ స్వీకారం, రాష్ట్రపతి ప్రసంగం వుంటుంది.

రాజస్థాన్ సమస్యపై జరిగే చర్చల సరళి ప్రభుత్వం, ప్రతిపక్షాల సంబంధాల విషయం వెల్లడికాగలదని అంటున్నారు.

మూడవ లోకసభలో ఈదిశలో స్థీప హరించినట్టు ప్రతిపక్షాలు వచ్చే పార్లమెంటులో వ్యవహరించకపోవచ్చునని, ప్రతిపక్షాలు బాధ్యతాయుతంగా పనిచేయవచ్చునని పరిశీలకులు భావిస్తున్నారు.

కొత్త లోకసభలో కాంగ్రెసు మెజారిటీ తగ్గిపోగా, ప్రతిపక్షాల అగ్రనాయకులు శ్రీ ఎస్.ఎ. డాంగే, శ్రీ ఎ.బి. వాజ్‌పాయ్, శ్రీ జార్జి ఫెర్నాండెజ్‌లు లోకసభలోకి వచ్చారు.

పాత లోకసభలో కాంగ్రెసు సభ్యులు 385 మంది, ప్రతిపక్షాలు 150 మంది కాగా, కొత్త లోకసభలో కాంగ్రెసు మెజారిటీ 40 మాత్రమే వున్నది.

కొన్ని ప్రతిపక్షాలు రాష్ట్రాలలో అధికారానికి రావడం కూడా ప్రతిపక్షాలు వ్యవహరించే పద్ధతిపై గణనీయమైన ప్రభావం కలుగచేయవచ్చు.

పదిన్ని విధానాలుగల ప్రతిపక్షాలు కలసి కొన్ని రాష్ట్రాలలో అధికారంలో వున్నాయి. ఆ రాష్ట్రాలలో కాంగ్రెసు ప్రతిపక్షంగా వున్నది. ఈపరిస్థితిలో ప్రతిపక్షంలో వుండి కాంగ్రెసు సభ్యులు వ్యవహరించే తీరు ఇతరరాష్ట్రాలలోని కాంగ్రెసు ప్రభుత్వాలకు కొంత ఇబ్బంది కలుగజేయవచ్చు.

ఈ పరిస్థితిలో పరస్పర సహాయ సహకారాలు ఇచ్చిపుచ్చుకు వుండవచ్చునని పరిశీలకులు భావిస్తున్నారు.

వచ్చే 29 వ తేదీన రైల్వేబడ్జెట్టును లోకసభలో ప్రతిపాదించడం జరగవచ్చు. 29 వ తేదీకి రెండు బడ్జెట్‌లపైన, రాజస్థాన్, గోవా బడ్జెట్టులపైన చర్చ ముగియవచ్చు.

బడ్జెట్టుపై ఓటింగ్ అనంతరం అర్థినెమ్సులన్నానే ప్రతిపాదించే బిల్లులను ఉభయ సభలు చర్చిస్తాయి. నిత్యావసర వస్తువుల బిల్లు, భూమి స్వాధీనంబిల్లు, ప్రజాప్రాతినిధ్యం చట్టం సవరణబిల్లును ఉభయ సభలు చర్చించవచ్చు.

రాజ్యసభ వచ్చే 20, 21, 23 తేదీలలో రాష్ట్రపతి ప్రసంగంపై చర్చిస్తుంది. ఈచర్చ తరువాత ఆ బడ్జెట్టునుగురించి చర్చ కొనసాగుతుంది.

వచ్చే సంవత్సరంలో కూడా ఆదాయ పన్ను, వార్షిక డిపాజిట్ పథకం లోగడ ఎద్దతిలో కొనసాగించే చట్టాలను కేంద్ర ఆర్థిక మంత్రి ప్రతిపాదిస్తారు.

కేంద్ర బడ్జెట్టును వచ్చే మే నెలలో ప్రతిపాదించవచ్చునని తెలుస్తున్నది.

అయితే 20 వ తేదీన జాతీయ బడ్జెట్టును ప్రతిపాదిస్తారని తెలుస్తున్నది.

ప్రతిపక్షాల నాయకులకు లోకసభలో స్థానం ఏర్పాటు

లోకసభలో స్పీకర్‌కు ఎడమవైపున ఏడు ప్రతిపక్షాల నాయకులకు ముందు వరసలో ప్రముఖ స్థానాలను కేటాయించే ఏర్పాటును లోకసభ సెక్రటేరియెట్ కొత్త ఏర్పాట్లు చేస్తున్నది.

అయా ప్రతిపక్ష సాయకుని పేరుక వరుసలో ఆ పార్టీ సభ్యులు కూర్చొంటారు.

లోకసభలో దాదాపు సగభాగం ప్రతిపక్షాల సభ్యులు వుంటారు. ఇండిపెండెంట్స్ (30 మంది)కు ప్రత్యేక బ్లాక్ కేటాయిస్తున్నారు. ప్రముఖ ఇండిపెండెంట్ సభ్యులయిన శ్రీ ఎన్. సి. చటర్జీ వంటి వారికి ముందు వరసలో సీటు ఏర్పాటు చేస్తున్నారు.

స్వతంత్ర పార్టీ, జనసంఘం, డి. ఎం. కె., ఎస్. ఎస్. పి., మితవాద కమ్యూనిస్టు పార్టీ. అతివాద కమ్యూనిస్టుపార్టీల నాయకులు వరుసక్రమంలో ముందువరసలో కూర్చుంటారు.

రాజస్థాన్‌లో రాష్ట్రపతి పాలన

భారతీయ జనసంఘం నిరసన

న్యూఢిల్లీ, మార్చి 15— భారతీయ జనసంఘం కేంద్ర కార్యవర్గం నిన్న ఇక్కడ సమావేశమై, రాజస్థాన్‌లో రాష్ట్రపతి పాలనను వెంటనే తొలగించి, సంయుక్తదళ పార్టీని ప్రభుత్వం ఏర్పరచడానికి గవర్నరు ఆహ్వానించాలని విజ్ఞప్తిచేసింది.

శ్రీ సుఖాడియా ప్రకటన

రాజస్థాన్ అసెంబ్లీలో కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీకి మెజారిటీ వున్నదని శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా నిన్న జరిగిన పార్టీ సమావేశంలో చెప్పారు.

సమావేశానికి అధ్యక్షత వహిస్తూ, "నా ప్రకటన కేవలం ఊహలపై ఆధారపడినది మాత్రం కాదు. వాస్తవమైనదే" అని శ్రీ సుఖాడియా స్పష్టం చేశారు.

మధులిమాయే విమర్శ

పాట్నా, మార్చి 15 — రాజస్థాన్‌లో రాష్ట్రపతి పాలన విధించడంవల్ల సంయుక్త సోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ మధులిమాయే ఒక నిరసన తెలియజేశారు.

విజయవాడలోని పశు ప్రదర్శనంలో మహారాష్ట్రనుంచి వచ్చిన దెవకీ జాతి ఎద్దును తిలకిస్తున్న వ్యవసాయ మంత్రి శ్రీ పి తిమ్మారెడ్డి

లోకసభ కార్యక్రమాల నిర్వహణపై ప్రతిపక్షాలతో ప్రధాని చర్చలు

స్పీకర్, డిప్యూటి స్పీకర్ ఎన్నిక విషయం సంప్రతింపులు

ప్రశాంత వాతావరణంలో పార్లమెంటు పనిచేసేందుకు తోడ్పాటుకు ఇందిరాగాంధి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మార్చి 15—

లోకసభ కార్యక్రమాలను ప్రశాంత వాతావరణం నిర్వహించడంలో తోడ్పడవలసినదిగా ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడు ప్రతిపక్ష నాయకులను కోరడం జరిగినది.

లోకసభ స్పీకర్ ఎన్నిక విషయం మరింత సమర్థవంతగా లోకసభ వ్యవహార నిర్వహణ గురించి ప్రధాని నేడు పదిమంది ప్రతిపక్ష నాయకులతో చర్చించారు.

నేటి సమావేశంలో ఎట్టి నిర్ణయాలు జరగలేనని తెలుస్తున్నది.

స్పీకర్‌ను సాధ్యమైనంత వరకు ఏకగ్రీవంగా ఎన్నుకొనడానికి ప్రయత్నించాలనే ప్రతిపక్ష నాయకులు సూచించారు.

స్పీకర్‌గా కాంగ్రెసు వాది ఎన్నికయిన పక్షంలో డిప్యూటీ స్పీకరుగా కాంగ్రెసేతర సభ్యుని ఎన్నికకు సమ్మతింపగలరా అని ప్రతిపక్షనాయకులు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధికి సూచించారు.

వివిధ సమస్యలనుగురించి చర్చించడానికి అఖిలపక్ష కమిటీల ఏర్పాటుచేయాలని శ్రీఎం. ఆర్. మసానీ సూచించారు.

స్పీకర్ అన్నిపక్షాల చీఫ్‌విప్పులతో స్థాయి సంఘాన్ని ఏర్పాటు చేయాలని ప్రతిరోజు లోకసభ సమావేశానికిముందు అరగంటసేపు ఈ స్థాయిసంఘం సమావేశమయి సభాకార్యక్రమాన్ని చర్చించాలని ఈ సంవర్షంలో సూచించడం జరిగినది.

కామన్స్ సభలో ఇట్టి ఏర్పాటు వున్నది

ఈ ప్రతిపాదనను ఎవరు వ్యతిరేకించలేదని అయితే స్పీకర్ ఈ విషయాలు నిర్ణయించవలసి వున్నందున స్పీకర్ ఎన్నిక తరువాత పరిశీలించవచ్చని నిర్ణయించినట్టు తెలుస్తున్నది.

సభా కార్యక్రమాల నిర్వహణకునంబంధించిన నిబంధనలను సవరించాలని ప్రతిపక్ష నాయకులు సూచించారు.

సభా కార్యక్రమాల భారం హెచ్చుతం దృష్ట్యా కాలపరిమితిని పొడిగించి, హెచ్చు సమావేశాలు జరపాలని కూడా ప్రతిపక్షాలు సూచించాయి.

ప్రశ్నోత్తరాల సమయాన్ని మరింతగా సద్వినియోగపరచుకోవాలని కూడా సూచించారు.

ప్రధానితో ప్రతిపక్షనాయకుల చర్చలు

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడు ప్రతిపక్ష నాయకులను కలుసుకొని లోకసభకార్యక్రమం ప్రశాంత వాతావరణంలో నిర్వహించే విషయం చర్చించారు.

లోకసభకు ఎన్నికయిన ప్రతిపక్ష నాయకులను ప్రధానికలుసుకొనడం ఇదే ప్రథమం.

దాదాపు గంటసేపు జరిగిన ఈ సమావేశం "స్నేహపూరిత, సుహృద్భావ వాతావరణంలో" జరిగినట్టు అభివర్ణించారు.

శ్రీ జగ్‌రామ్ మథోక్ (జనసంఘం) శ్రీ ఎన్. ఎం. జోషి ఎస్. ఎస్. పి) శ్రీ ఎస్. ఎస్. ద్వివేది (పి. ఎస్. పి.) శ్రీ ఎ. కె. గోపాలన్ (అతివాద కమ్యూనిస్టు) శ్రీ పి. రామమూర్తి (అతివాద కమ్యూనిస్టు) శ్రీ ఎన్ దండేకర్ (స్వతంత్ర) శ్రీ ఫ్రాంక్ ఆంథోని (నామినేటెడ్) శ్రీ ఎన్. సి. చటర్జీ (ఇండిపెండెంట్) నేడు ప్రధానిని కలుసుకొన్నారు.

ప్రధానితోపాటు, శ్రీ దావన్, డాక్టర్ రామ్‌సుభగ్‌సింగ్‌లు కూడా చర్చలలో పాల్గొన్నారు.

లోకసభ కార్యక్రమాలు ప్రశాంత వాతావరణంలో కొనసాగింపడంలో ప్రతిపక్ష నాయకులు తమ పూర్తి సహకారం వుండగలదని ప్రధానికి హామీనిస్తూ, అందుకు అవసరమైన వాతావరణం కల్పించాలని కోరారు. ఈ విషయంలో ముందుగా రాజస్థాన్‌లో రాష్ట్రపతి పరిపాలనను రద్దు చేయాలని వారు కోరారు.

ఈ విషయం హోం మంత్రితో సంప్రతింపగలనని ప్రధాని హామీ ఇచ్చారు.

ప్రధానితో చర్చల అనంతరం ప్రతిపక్షాల నాయకులు అరగంటకు పైగా వేరుగా సంప్రతింపులు జరిపారు.

స్పీకర్, డిప్యూటీ స్పీకర్ ఎన్నికగురించి ప్రతిపక్షాల నాయకులు చర్చించారు.

ప్రతిపక్ష నాయకుల చర్చల అనంతరం శ్రీ దండేకర్ (స్వతంత్ర) ఈ విషయంలో ప్రతిపక్ష నాయకుల అభిప్రాయాలను ప్రధానికి తెలియజేశారు.

స్పీకర్, డిప్యూటి స్పీకర్ పదవులకు ఏకగ్రీవ ఎన్నిక జరగడం వాంఛనీయమని ప్రతిపక్ష నాయకులు ప్రధానికి తెలియజేశారు.

అయితే స్పీకర్ పదవికి కాంగ్రెసుపార్టీ అభ్యర్థిని నిలబెట్టిన పక్షంలో ఏకగ్రీవ ఎన్నికకు ప్రతిపక్షాలు సమ్మతించవని స్పష్టపరచినట్టు తెలుస్తున్నది.

కాంగ్రెసుపార్లమెంటరీపార్టీసమావేశంలో ప్రతిపక్షాల నాయకుల అభిప్రాయాలను శ్రీమతి ఇందిరా గాంధి తెలియజేస్తారు. నేటి సాయంత్రం పార్లమెంటరీపార్టీ సమావేశం జరుగుతుంది.

స్పీకర్ ఎన్నిక, రాజస్థాన్ సమస్యపై అవలంబించవలసిన ఎత్తుగడలను గురించి చర్చించడానికి రేపు తిరిగి ప్రతిపక్షనాయకులు సమావేశంకానున్నారు.

రాష్ట్రపతుల్వాలతో పూర్తి సహకారం నెరపగలమని ప్రధాని ప్రతిపక్ష నాయకులకు హామీనిచ్చినట్టు తెలుస్తున్నది.

పశుప్రదర్శన

(1వ పేజీ తరువాయి)

సక్రమంగా లభ్యమయితే పంటలు రెట్టింపు కాగలవని ఆయన తెలియచేశారు.

కేంద్రప్రభుత్వం అధికంగా మన రాష్ట్రానికి రసాయనిక ఎరువులు అందచేయాలని తాము కోరామని అన్నారు.

ఎరువుల పంపకం గతంలో డిపార్టుమెంట్, కోఆపరేటివ్ సొసైటీలు, సమితుల ద్వారాను జరిగిందని, ఆ పంపకం కూడా సరియోగ్యమయిందని ఆయన తెలియచేశారు.

రైతుల సంఘాలద్వారా ఎరువుల పంపకం

రైతులు సంఘాలు ఏర్పాటుచేసుకొని, ఆయా సంఘాలద్వారా ఎరువుల పంపిణీ జరుపుకుంటే మంచిదిగా తాము భావిస్తున్నామని అన్నారు.

వివిధరకాల ఆహారధాన్యాల ఉత్పత్తి దాన్లు, వారివారి సంఘాలను నెలకొల్పడం భావ్యంగా వుండగలదని, తద్వారా ఎరువుల పంపిణీ జరుపుకుంటే రైతులలో అసంతృప్తి తగ్గగలదని ప్రభుత్వం కూడ ఆ విషయంలో ఆలోచిస్తోందని ఆయన తెలియచేశారు.

వ్యవసాయాభివృద్ధి

గత రెండు సంవత్సరాలుగా దేశంలో కనివిని ఎరుగని కాటకం ఏర్పడిందని అన్నారు.

మిగులు రాష్ట్రాలలోని ఆహార ధాన్యాలు తరుగు ప్రాంతాలకి తరలించడం వల్ల, మిగులు ప్రాంతం ప్రజలు కూడ తిండి గింజలకు ఇరకాటపడడం జరిగిందని శ్రీ తిమ్మారెడ్డి అన్నారు,

తరుగు ప్రాంతాలలో కూడ ప్రత్యేక పథకాలు అమలుజరిపి, ముమ్మందు కరువు ఏర్పడకుండా చర్యలు గైకొంటున్నదని అన్నారు. ప్రజల సహకారం లేకపోతే ఆహార సమస్య ప్రభుత్వం సక్రమంగా పరిష్కరించలేదని ఆయన తెలిపారు.

పశుగణాభివృద్ధి వ్యవసాయంపైనే ఆధారపడి వుందని, నేడు రైతు ఉత్పత్తిని పెంచడమే దేశభక్తిగా భావించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

రైతులకు ఉత్పన్నమయ్యే వివిధ సమస్యలు ప్రభుత్వం త్వరితగతిని పరిష్కరించుటకు ప్రయత్నించగలదని, అధికంగా పండించే రైతులకు ప్రభుత్వం సగదురూపంలో బహుమతులు అందజేయగలదని అన్నారు.

రైతాంగం వ్యవసాయాభివృద్ధికికోడ్పడాలని, వారు ప్రభుత్వానికి మూవనలిస్తూలని అమలుజరిపేటట్టుగా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని ఈ విషయంలో కృష్ణాజిల్లా రైతులు ముందుకురావాలని ఆయనకోరారు.

కృష్ణా, గోదావరి, బెల్టు ఏరియాలో భూగర్భజలాన్ని బయటకు తెచ్చుటకు ప్రభుత్వం ఆలోచిస్తోందని. దానివల్ల ఎనిమిది

(మిగతా 8వ కాలంలో)

బీటెన్‌బర్గ్‌నుంచి స్వెట్లానా అదృశ్యం

డీటెన్‌బర్గ్ మార్చి 15—స్విట్జర్లాండ్ లోని విహార పర్వత కేంద్రం సుంచి స్టాలిన్ కుమార్తె మరొక అజ్ఞాత ప్రదేశానికి వెళ్ళినట్టు పోలీసులు అధికారరీత్యా తెలిపారు.

మొన్న శనివారంనాడు అమె ఇక్కడకు వచ్చినప్పటి నుంచి ఎక్కడవుంటున్నది ఎవరికీ తెలియడంలేదు.

అయితే పత్రికా విలేకరులు చిట్టచివరకు అమె ఆడను కనిపెట్టారు. అమె డీటెన్ బర్గ్‌కు వచ్చినట్టు పోలీసులు ధృవపరచారు.

ప్రస్తుతం అమె ఎక్కడ వున్నది పోలీసులు వెల్లడించ నిరాకరిస్తున్నారు.

స్వెట్లానా పత్రికా ప్రతినిధులలో మాట్లాడవచ్చునని, అయితే తేదీ యింకా నిర్ణయం కాలేదని అధికార రీత్యా తెలిపారు.

స్వెట్లానాకు అమెరికాలో ఆశ్రయం నిరాకరించినందుకు ఇద్దరు అమెరికన్ రిపబ్లికన్ కాంగ్రెసు సభ్యులు ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. అయితే అధికార రీత్యా జారీచేసిన ప్రకటనలో అమె ఆశ్యర్థనను నిరాకరించడం గాని, సమ్మతించడంగాని జరగలేదని మాత్రం స్పష్టపరచడం జరిగినది.

మానవత దృక్పథంతో అమెరికా ఈ విషయంలో ఆసక్తిలో వున్నదని అధికార ప్రతినిధి తెలిపారు.

స్వెట్లానా వ్యక్తిగతఅభిలాష ప్రకారం అమె భావి కార్యక్రమం ఆధారపడి వుంటుందని ఆయన తెలిపారు తాత్కాలికంగా అమె స్విట్జర్లాండ్‌లో వుంటున్నదని ఆయన అన్నారు.

"తన భావి కార్యక్రమాన్ని గురించి అమె స్వయంగా నిర్ణయించుకొనవచ్చు" అని అమెరికా విదేశాంగ మంత్రి శ్రీ డీన్‌రస్క్ నిన్న వ్యాఖ్యానించారు.

ఉత్తరప్రదేశ్‌లో ఎన్.జి.ఓ.ల సమ్మె విరమణ

చీఫ్ సెక్రటరీతో జరిగిన చర్చల ఫలితంగా

లక్నో, మార్చి 15— కొత్త చీఫ్ సెక్రటరీ శ్రీ బి. బి. లాల్‌తో తాను జరిపిన చర్చలు సంతృప్తికరంగా పునర్వ్యవస్థాపనా గెజిటెడ్ ఉద్యోగుల పని విరమణల సమ్మెను ఉపసంహరించుకొంటున్నట్టు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వోద్యోగుల సంయుక్త మండలి ప్రధాన కార్యదర్శి శ్రీ పి. ఎల్. సుకుల్ నిన్న సాయంత్రం ప్రకటించారు.

ఉద్యోగుల సమావేశంలో ఈ ప్రకటన శ్రీ సుకుల్ చేయడం జరిగింది. ముఖ్యమంత్రి శ్రీ సి. బి. గుప్తా కూడా ఈ సభలో ప్రసంగించారు.

ఉద్యోగుల సమ్మె ఎదవ తేదీన ప్రారంభమయింది. తొమ్మిది రోజులపాటు ఈసమ్మె కొనసాగవలసివుంది.

శ్రీ కొండా లక్ష్మణ్

రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ సందర్శన

హైదరాబాద్, మార్చి 15— రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల, విలాసయాత్ర, కార్మికశాఖ మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ నిన్న రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖను సందర్శించారు.

ఈ శాఖ అధికారులను ఉద్దేశించి ప్రసంగిస్తూ శ్రీ లక్ష్మణ్ బాపూజీ, ప్రజలు, ప్రభుత్వం మధ్యసంధానంగా వ్యవహరించడంలో సమాచార, పౌర సంబంధాల శాఖ ప్రముఖమైన పాత్రను వహించవలసి వున్నదని చెప్పారు.

కమ్యూనిటీ రేడియో సెట్లను గురించి ప్రస్తావించి ప్రజాసమూహాల ప్రచార సాధనాలుగా రేడియోలు చాలా బాగా ఉపకరిస్తాయన్నారు.

డైరెక్టర్ శ్రీ బి. డి. రెడ్డి మంత్రికి స్వాగతం చెప్పారు. సమాచార పౌర సంబంధాల శాఖ నిర్వర్తించే కార్యకలాపాలను గురించి ఆయన వివరించారు.

భారత ప్రధానిగా ఇందిర ఎన్నికపట్ల హర్షం

—దేశదేశాలనుంచి అభినందనలు

న్యూయార్క్, మార్చి 15—

శ్రీమతి ఇందిరా గాంధి భారత ప్రధానిగా తిరిగి ఎన్నిక కావడాన్ని ఆమె ఏర్పరచిన మంత్రివర్గాన్ని ఆహ్వానిస్తూ, వివిధ అభివృద్ధికార్యక్రమాలు, ప్రపంచ శాంతికృషిలో ఇండియా-అమెరికా సహకారం కొనసాగగలదని అమెరికన్ విదేశాంగ శాఖ ప్రతినిధి అభిప్రాయపడినారు.

అమెరికా స్టేట్ శాఖ ప్రతినిధి రాబర్ట్ మెక్‌లాస్కీ ఇందిరాగాంధి ఎన్నికపట్ల స్టేట్ శాఖ అభినందనలు తెల్పుతున్నదన్నారు. భారతదేశంలో జరిగిన ఎన్నికలముగిసి పార్టీ లీడర్‌గా శ్రీమతి ఇందిరాగాంధిని ఎన్నుకోవడం జరిగిందని. ఆమెతోను ఆమె ముందు భారత ప్రధానిగా పనిచేసిన వారితోను కలిసి పనిచేయడం జరిగిందని ముమ్ముందు కూడా సహకారం కొనసాగగలదనే తాముఆశిస్తున్నామని తెలిపారు.

భారత ఆంతరంగిక విదేశాంగ విధానాలలో ఎట్టిమార్పు ఉండదని. ఆహార స్వయం సమృద్ధి సాధనకు భారతదేశం కృషిచేయగలదని శ్రీమతి ఇందిరాగాంధి చేసిన ప్రకటనను ఇతర అమెరికన్ అధికారులు కూడా ఆహ్వానించారు.

ఎన్నికలలో ఎవ్వరికైనా కొందరు పాతవారు ఓడిపోవడం, కొత్తవారు గెలవడం సంతోషమనికూడా అమెరికన్‌వర్గాలు సంతృప్తి చెందాయి.

శ్రీ మూర్తీదేశాయి ఉపప్రధానిగా ఎన్నిక కావడం అర్థికశాఖను చేపట్టడంపై స్వదేశంలోను ఇతర దేశాలతో అర్థిక వ్యవహారాలలోను మితవాదాన్ని అనుసరించవచ్చని అమెరికన్‌వర్గాలు తెలుస్తున్నాయి.

ప్రధానికి అభినందనలు

కొలాలంపూర్, మార్చి 15—శ్రీమతి ఇందిరాగాంధి భారత ప్రధానిగా ఎన్నికయినందుకు మలేసియా ప్రధాని టుంకు అబ్దుల్ రహమాన్ అభినందనలు తెలిపారు. భారత ప్రజలకు శాంతి సంపదలను సమృద్ధిచేయడంలో మలేసియా ప్రజలు, ప్రభుత్వం తోడ్పడగలదని ఆయన అన్నారు.

భారత ఎన్నికలు కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ నాయకుని ఎన్నికపై మలేసియా ప్రజలు చాల ఆసక్తిని కనబరచారు. శ్రీమతి ఇందిరాగాంధి ఎన్నికను కొత్త మంత్రివర్గ నిర్మాణాన్ని పత్రికలు ప్రకటించాయి రేడియో టెలివిజన్‌లు ప్రముఖంగా వార్తలు ప్రసారం చేశాయి.

యుగోస్లావియా ప్రధాని అభినందనలు

బెల్‌గ్రేడ్, మార్చి 15—భారతప్రధానిగా శ్రీమతి ఇందిరాగాంధి ఎన్నికవడంపై యుగోస్లావియా ప్రధాని పీటర్ స్టాంబోలిక్ అభినందనలు తెలిపారు. ఉభయదేశాల స్నేహసంబంధాలు మరింతగా బలపడగలవని ఆయన ఆశించారు.

నాసర్ అభినందనలు

న్యూఢిల్లీ, మార్చి 15 — ఐక్యఅరబ్ రిపబ్లిక్ అధ్యక్షులు గమాల్ అబ్దుల్ నాసర్ ద్వారా తొలగించాలని, విదేశీమారక ద్రవ్యం లభ్యం కాక ప్రజ్ఞర్లు కొరత ఏర్పడిందని ఆయన అన్నారు.

సభాధ్యక్షులు డాక్టర్ ఆయ మాట్లాడుతూ ప్రదర్శనానికి ఏడువందల దరఖాస్తులు వచ్చాయని. 2 జాతుల పశువులు ప్రదర్శనకు వచ్చాయని పశుపోషకులకు ఈప్రదర్శనం ఉపకరించగలదని అన్నారు.

గత రెండుసంవత్సరాలుగా ఆంధ్రలో జర్సీ జాతి పశువుల పెంపకాన్ని ప్రారంభించామని అన్నారు

డాక్టర్ ఎ.ఎస్.పి. రావు వందనసమర్పణ చేశారు.

పశువుల ప్రదర్శన

ఈ ప్రదర్శనకు పంజాబ్ హర్యానా, మధ్యప్రదేశ్ మహారాష్ట్ర పైనూరు, ఆంధ్రప్రదేశ్ నుంచి 25 జాతుల పశువులు వచ్చాయి బెంగళూరునుంచి దేని అవులు ప్రదర్శనానికి ఒక ప్రత్యేకత

గేదెలు అవులు, గొర్రెలు, పందులు, ప్రదర్శనలో పాల్గొన్నాయి.

శ్రీ వల్లభనేని వరప్రసాదరావు ఆవుకు బహుమతి

గుడ్లవల్లేరుకు చెందిన శ్రీ వల్లభనేని వరప్రసాదరావుకు చెందిన ఒక మేలిరకం ఆవుకు నేడు ఇక్కడి యెయ్యి రూపాయల బహుమతి అందిచేశారు.

ఈ ఆవు 1966 సంవత్సరంలో పశు ప్రదర్శనలో పాల్గొంది. 29 పౌనుల పాలు ఇచ్చినందుకు ప్రత్యేకంగా బహుమతి అందచేశారు.

ధరలపై, వేతనాలపై జాతీయ విధానాలు

ఆర్థిక సుస్థిరత సాధనకు అవసరమని రిజర్వుబ్యాంకి గవర్నర్ భట్టాచార్య సూచన

బొంబాయి, మార్చి 15 —

ఆర్థిక సుస్థిరత సాధన నిమిత్తం ధరలు, వేతనాలు, డివిడెండ్లపై ఒక జాతీయ విధానాన్ని అనుసరించాలని రిజర్వు బ్యాంకి గవర్నరు శ్రీ పి సి భట్టాచార్య సూచించారు

వేతనాలు, ఆదాయంలో పెరుగుదలను దేశంలో ఉత్పత్తి పెరుగుదలతో జతపరచాలని ఆయన పేర్కొన్నారు

వేతనాలు, ఆదాయం పెరుగుదలలో సంభవిస్తున్నగు ప్రత్యేక ఆర్థిక సమస్యలపై ఏర్పాటుచేయబడిన సభలో ప్రసంగిస్తూ శ్రీ భట్టాచార్య పైవిధంగా అన్నారు.

దేశంలో ఆర్థిక స్థిరత్వాన్ని తిరిగి సాధించడానికి ద్రవ్యోల్బణ రాకుండా పెంటనే తగు చర్యలు గైకొనాలని ఆయన సూచించారు.

రాజకీయ స్థిరత్వానికి ఆర్థిక స్థిరత్వం చాలా ముఖ్యమని శ్రీ భట్టాచార్య పేర్కొన్నారు ద్రవ్యోల్బణాన్ని అరికట్టడానికి ఉత్పత్తిని హెచ్చించడమే ఏకైక మార్గమని అన్నారు.

అయితే ఈ విషయం మన అజమాయిషీలో లేని పెక్కు అంశాలపై ఆధారపడి వున్నదని అన్నారు.

ద్రవ్యోల్బణాన్ని అరికట్టడానికి మొదటి చర్యగా అర్థిక రంగంలో ఇత్థంభిక అవసరాలను మొదటిగా అరికట్టాలని ఆయన సూచించారు.

ధరలు, వేతనాలు డివిడెండ్లపై ఒక జాతీయ విధానాన్ని అనుసరించడంవల్ల ద్రవ్యోల్బణాన్ని కొంతవరకు అరికట్టవచ్చునని అన్నారు.

వేతనాలు, ఆదాయంలో పెరుగుదలను దేశంలో ఉత్పత్తి పెరుగుదలతోపాటు జతపరచే పక్షంలో దేశంలో వస్తువులు, సర్వీసుల అవసరాలను చాలావరకు తగ్గించగలమని అన్నారు. అయితే వేతనాలు, ఆదాయాలు చాలా స్వల్పంగా వున్న ఇండియా వంటి దేశంలో ఇది సాధ్యంకాకపోవచ్చన్న అభిప్రాయాన్ని శ్రీ భట్టాచార్య వెలిబుచ్చారు.

దేశంలో ధరల పెరుగుదలవల్ల ఎగుమతుల అభివృద్ధికి ఏర్పడిన అవరోధాలను తొలగించడానికి రూపాయి విలువ తగ్గింపు ఇక్కడికి సరమమైన చర్య అని ఆయన పేర్కొన్నారు.

"సందిగ్ధ స్థితిలో యూనివర్సిటీని విడిచి వెళ్లబోను"

విద్యార్థులకు బనారస్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ హామీ

వారణాసి, మార్చి 15— యూనివర్సిటీని కిష్టరిస్థితిలోవుంచి తాను యూనివర్సిటీని వదలివెళ్ళనని కేంద్ర విద్యామంత్రిగా ఎన్నికైన బనారస్ హిందూ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ త్రిగుణసేన్ నిన్న రాత్రి తమ నివాసగ హానికి వచ్చిన వందలాది విద్యార్థులకు హామీనిచ్చారు

"యూనివర్సిటీ కోసం కృషి చేయడమే నా మొదటి బాధ్యత" అని ఆయన పేర్కొన్నారు.

"మంత్రి పదవిని చేపట్టడం ద్వారా విద్యారంగానికి విద్యార్థులకు సేవచేయడం సాధ్యంకాదని తలంచే పక్షంలో నేను మంత్రి పదవిని అంగీకరించను అని కూడా డాక్టర్ త్రిగుణసేన్ ప్రకటించారు.

యూనివర్సిటీ అభివృద్ధికి ఆయన విరోధించిన వివిధ పథకాలు పూర్తి అయ్యేంతవరకు యూనివర్సిటీని వదలి వెళ్ళరాదని విద్యార్థులు చేసిన విజ్ఞప్తికి డాక్టర్ సేన్ పై విధంగా చెప్పారు.

బనారస్ హిందూ యూనివర్సిటి ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ అత్యవసర సమావేశంలో వెంట్లానే నిమిత్తం యూనివర్సిటీ రిజిస్ట్రార్ గౌరవ కోశాధికారిల పెంట డాక్టర్ సేన్ కాదులో బయలుదేరి వెళ్ళారు.

మంత్రి పదవిలోనూ యూనివర్సిటీ వ్యవహారాలను ఒక్కడిద్దినానికి విలుగా ఒక పరిష్కారాన్ని చేసికొనే నిమిత్తం ప్రధాని, రాష్ట్రపతి ప్రభుత్వులలో అయన చర్చించగలరని తెలుస్తున్నది.

కేరళ అసెంబ్లీలో ఆంగ్లో-ఇండియన్ వర్గ ప్రతినిధిగా శ్రీ ఎస్. పి. లూయిస్‌ను గవర్నర్ నామినేట్ చేశారు.

(5 వ కాలం తరువాయి)

లక్షల ఎకరాలకు అదనంగా నీరు లభ్యం కాగలదని ఆయన తెలియచేశారు.

కృష్ణా, గోదావరి నదుల ముఖ్యకాల్వలతో పట్టు ఏర్పడిందని, దానిని, ప్రజ్ఞర్ల ద్వారా తొలగించాలని, విదేశీమారక ద్రవ్యం లభ్యం కాక ప్రజ్ఞర్లు కొరత ఏర్పడిందని ఆయన అన్నారు.

సభాధ్యక్షులు డాక్టర్ ఆయ మాట్లాడుతూ ప్రదర్శనానికి ఏడువందల దరఖాస్తులు వచ్చాయని. 2 జాతుల పశువులు ప్రదర్శనకు వచ్చాయని పశుపోషకులకు ఈప్రదర్శనం ఉపకరించగలదని అన్నారు.

గత రెండుసంవత్సరాలుగా ఆంధ్రలో జర్సీ జాతి పశువుల పెంపకాన్ని ప్రారంభించామని అన్నారు

డాక్టర్ ఎ.ఎస్.పి. రావు వందనసమర్పణ చేశారు.

పశువుల ప్రదర్శన

ఈ ప్రదర్శనకు పంజాబ్ హర్యానా, మధ్యప్రదేశ్ మహారాష్ట్ర పైనూరు, ఆంధ్రప్రదేశ్ నుంచి 25 జాతుల పశువులు వచ్చాయి బెంగళూరునుంచి దేని అవులు ప్రదర్శనానికి ఒక ప్రత్యేకత

గేదెలు అవులు, గొర్రెలు, పందులు, ప్రదర్శనలో పాల్గొన్నాయి.

పశ్చిమ బెంగాల్ కాంగ్రెసు కార్యదర్శి సంతృప్తి

ప్రధాని ఇందిరా గాంధి నాయకత్వాన కేంద్రంలో ఏర్పడిన నూతన మంత్రివర్గం పట్ల పశ్చిమ బెంగాల్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ సుర్జీ రుద్ర తమ సంతృప్తిని వెలిబుచ్చారు.

త్రిలోకీసింగ్ విమర్శ

ప్రజాసోషలిస

చిత్తూరులో రాగి పైరుకు 'యూరియా' కొరత

సల్ఫేట్ ఎరువులు సరఫరా చేస్తామంటే

అవి తమ పంటకు సరిపడవని రైతాంగం ఆందోళన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) తిరుపతి, మార్చి 15—

"రాగి" పైరుకు ప్రధానంగా ఉపయోగించే "యూరియా" ఎరువుకు చిత్తూరు జిల్లాలో తీవ్రమైన కొరత ఏర్పడి, రైతులు ఆందోళన చెందుతున్నట్లు తెలియవచ్చినది.

చిత్తూరు జిల్లా మొత్తంపై ఏదో కొద్ది ప్రాంతంమినహా తక్కిన కాలంలో "రాగి"పైరు అధికంగా పెడతారు. మొక్కలు నాటే ముందు పొలంలో అమోనియం సల్ఫేటు వేసి దమ్ము చేసి నాట్లు వేస్తారు. నాట్లు పడిన పిదప ఎకరానికి 205 కేజీలలో "యూరియా" వేయవలసి వుంటుంది.

తొలత నాట్లు తరువాతనే అమోనియం సల్ఫేటు దొరకక రైతాంగం చాలా తపన పడినది. ఎలాగో నాట్లు పూర్తి చేసిన పిదప ప్రస్తుతం "యూరియా" దొరకక రైతులు కాలికి బలపం కట్టుకొని తిరుగుతున్నట్లు చెబుతున్నారు.

జిల్లాలోని కొన్ని ప్రాంతాలలో బావులు, కుంటలకింద ఈ నెలలో "కాడుపైరు" అనే వరిని వేస్తారు. పంచదిగిరి, కాళహస్తి, పుత్తూరు తాలూకాలలో కొన్ని ప్రాంతాలలో కరెంటు వున్నచోట్ల ఈ కాడు పైరులను అధికంగా పెడతారు. ప్రధానంగా దీనికి నాట్లువేసిన పక్షం, లేక నెల రోజులలో "యూరియా" వేస్తే అధిక రాలు బడి ఇస్తుంది.

అయితే, ఎక్కడా "యూరియా" దొరకడంలేదు అప్పుడప్పుడు వచ్చే కోటాలో గ్రామానికి నాలుగైదు బస్తాలు కేటాయిస్తారు. కొన్ని గ్రామాలలో ఎకరాకు రెండు మూడు కేజీలు ఇస్తున్నారు. ఎకరాకు రెండు మూడుకేజీలుతీసుకువెళితే చేనేది లేక అసలు కొన్ని ప్రాంతాలలో రైతాంగం తీసుకువెళ్ళడమే లేదు.

"యూరియా" కొరకు రైతాంగం యూరతలు పడుతుంటే "అమోనియం సల్ఫేటు" ఇస్తామని పంచాయతీ సమితుల అధికారులు అంటున్నారట. ఈ స్థితిలో "యూరియా" వేస్తేనే తమ పంటకు అధిక రాలుబడి పుటుందని రైతులు అంటున్నారు.

ఈ విషయమై పెక్కు పంచాయతీ సమితుల అధికారులు ప్రస్తావిస్తూ, రసాయనపు ఎరువులే ఏర్పరకలను కేటాయించే బాధ్యత తమది కాదని, పైఅధికారులు తమకు కేటాయించిన మేరకు గ్రామాలకు పంపకం చేయడమే తమ వంతని తెలుపుతున్నారు.

జిల్లాలలో ఏ పైరు పెడతారో ఆ పైరుకు ఏ రకం రసాయనిక ఎరువు వాడితే అధికరాలుబడి ఇస్తుందో ఆ మేరకు ఆయా కాలాలలో కేటాయింపులు చేస్తే బావుంటుందని కొంటా కేటాయింపులు జరిగే సమయాలలో పై అధికారులు సమితుల అభిప్రాయం సమితి అధికారులు ప్రజల అభిప్రాయం తెలుసుకోవడం అవసరమని ఇక్కడి రైతులు అభిప్రాయపడుతున్నారు.

ఈనాడు గ్రామాలకు సల్ఫేట్, ఇతర రకాలు కేటాయించిన మేరకు "యూరియా" కేటాయించి చివరుంచే జిల్లాలో ఇంతటి తీవ్రమైన పరిస్థితి ఏర్పడి వుండేదికాదని రైతులు భావిస్తున్నారు.

బ్లాక్ మార్కెట్టులో దాదాపు రు. 60 నుంచి రు. 65 వరకు "యూరియా"ను అమ్ముతున్నారు అసలు ధర రు 36 మాత్రమే బ్లాక్ మార్కెట్టులో కూడా ఈ సారి "యూరియా" లభించలేదు.

తక్షణమే వ్యవసాయ శాఖాధికారులు ఈ జిల్లాలో ఏర్పడిన "యూరియా" కొరతను గుర్తించి, తీర్చగలరని రైతులు ఆశిస్తున్నారు.

మరి పక్షం రోజులు గడిచి పై "యూరియా"ను రైతులు అంతగా కోరారు కనుక దానిని సర్కారే సరఫరా చేయవలసి వస్తున్నదు.

కాంగ్రెస్ కార్యకర్తలకు ప్రజలతో సాన్నిహిత్యం

విజయవాడలో శ్రీ మరుపిళ్ళ చిట్టి అభిభాషణ

విజయవాడ, మార్చి 15 — పదవ తేదీ రాత్రి ఇక్కడి కొత్తపేట శ్రీ సీతారామస్వామి కళ్యాణ మండపంవద్ద శ్రీ బైశెట్టి నారాయణ పు అధ్యక్షతన మూడవ వార్డు కాంగ్రెసు కార్యకర్తలు, అభిమానుల సమావేశం జరిగినది. సమావేశంలో కాసనసభ్యులు శ్రీ మరుపిళ్ళ చిట్టి జనరల్ ఎన్నికలలో కాంగ్రెసు కార్యకర్తలు అహోరాత్రాలు కృషిచేసి కాంగ్రెసుకు అఖండవిజయం చేకూర్చినందుకు కార్యకర్తలను అభినందిస్తూ ఇకపై కాంగ్రెసు కార్యకర్తలు ప్రజలతో సన్నిహితసంబంధం పెంపొందించుకొని, ప్రజల సమస్యలనుతీర్చడానికి, కాంగ్రెసును పటిష్టవంతం చేయడానికి కృషి చేయవలెనని అభిభాషించారు.

మరునాటి రాత్రి ఆ వార్డు కాంగ్రెసు కమిటీ ఆధ్వర్యపర సమావేశం శ్రీ బైశెట్టి నారాయణరావు అధ్యక్షతన జరిగినది సమావేశంలో శ్రీయుతులు మహాదేవు రామారావు, రాంపిళ్ళ సూర్యనారాయణ, తమ్మిన రాములు ఉపన్యసించారు.

గౌరవ వేతనాలనుపొందే ప్రతికాంగ్రెసు వాది ఆయా కమిటీలతో సహకరించి, కాంగ్రెసును ఆర్థికంగా ఎట్టివవంతం చేయడానికి తాలూకా, పట్టణ కాంగ్రెసు కమిటీలకు తొడ్పడవలసినదిగా కోరుతూ తీర్మానించారు.

మరొకచోట సన్మానం

విజయవాడ, మార్చి 15— ఈ నెల 12 వ తేదీ సాయంత్రం ఇక్కడి నాలుగవ వార్డులోని మల్లేశ్వరీ థియేటర్సు అధ్వర్యాన పిల్లి కనకయ్య భవన్‌లో కాసనసభ్యులు శ్రీ మరుపిళ్ళ చిట్టిని శ్రీ రాంపిళ్ళ సత్యాదీ అప్పలస్వామి అధ్యక్షతన సన్మానించారు. ప్రధాన కార్యదర్శి శ్రీ పిళ్ళా నాగేశ్వరరావు స్వాగతం పలికారు. అధ్యక్షులు శ్రీ భోగవల్లి వెంకటస్వామి శ్రీ చిట్టికి నూతన వస్త్రాలను సమర్పించారు.

శ్రీ చిట్టి తమకు జరిగిన సన్మానానికి కృతజ్ఞులు తెలుపుతూ కార్యకర్తలు ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తమకు తెలియచేస్తే, వాటిని వెంటనే తీర్చడానికి కృషి చేయగలమన్నారు.

శ్రీ యాకి భాస్కర అప్పారావు అభినందనలు తెలియచేశారు.

నిడదవోలులో ఇండిపెండెంటు అభ్యర్థికి సన్మానం

నిడదవోలు, మార్చి 15— మొన్న సాయంత్రం స్థానిక లింగమూర్తి ఆనుమతి ఆవరణలో నిడదవోలు గ్రామ పన్నాన సంఘంవారు కేవ్వురు నియోజకవర్గం నుంచి ఇండిపెండెంటు అభ్యర్థిగా విజయం సాధించిన శ్రీ గుంటముక్కల బుచ్చిరాయుడును సన్మానించారు సభకు శ్రీ చెరుకుపల్లి దక్షిణామూర్తిశాస్త్రి అధ్యక్షత వహించారు. శ్రీ కొడాలి సూర్యనారాయణమూర్తి సన్మాన పత్రం చదివారు. సభలో యుతులు డాక్టరు వి ఎల్ ఎన్ రాజు, టి వి. రత్నం, నడింపల్లిసత్యనారాయణ గోపరాజు వెంకటానందం, కొంపెల్ల కామేశ్వరరావు, యిరిపాటి వెంకన్న, మందరవు అప్పారావు మాట్లాడారు.

శ్రీ బుచ్చి యుడు గౌరవార్థం ప్రముఖ న్యాయవాది శ్రీ వుద్దగిరి సత్యం శేటీటి విందు చేశారు. ఈ సమావేశానికి శ్రీ చెరుకుపల్లి దక్షిణామూర్తిశాస్త్రి అధ్యక్షత వహించారు. సభలో శ్రీయుతులు డాక్టరు వి ఎల్, ఎన్.రాజు, టి.వి. రత్నం.నడింపల్లి సత్యనారాయణమూర్తి, కొత్తపల్లి శ్రీరాములు మాట్లాడారు.

నావికులకు శిక్షణ తరగతులు

బందరులో ఆరువారాలపాటు నిర్వహణకు ఏర్పాట్లు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

బందరు, మార్చి 15— బందరులో నావికులకు శిక్షణ తరగతులను నిర్వహించడానికి కేంద్ర రవాణా మంత్రిత్వశాఖకు ప్రాంతీయ ఆఫీసు (పెయిల్స్) ఏర్పాట్లు చేస్తున్నది.

నావికులకు ఈ శిక్షణ తరగతులు ఆరువారాలపాటు నిర్వహించబడతాయి శిక్షణా కాలంలో ప్రైవేటులకు నెలకు రు 50 చొప్పున స్టైపెండు ఇస్తారు. ఈ మొత్తం కొంత ప్రయాణ భత్యాలు కూడా ఇస్తారు.

గుంటూరు లోకసభ నియోజకవర్గంలో అఖండవిజయం పొందిన పిమ్మట ఢిల్లీ చేరగానే శ్రీ కొత్త రఘురామయ్యకు ఘన స్వాగతం లభించింది

ఆంధ్రలో తయారైన చేతి పరిశ్రమ వస్తువులు

ఆస్ట్రేలియాలో మంచి గిరాకీ వుండగలదని హ్యాండ్‌లూమ్స్ డైరెక్టర్ శ్రీ దార్ వివరణ

"ఆంధ్రజ్యోతి" ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 15 —

ఆంధ్రప్రదేశ్‌లో తయారయిన చేతి పరిశ్రమ వస్తువులపట్ల ఆస్ట్రేలియా ప్రజలు విశేషమైన కుతూహలాన్ని, ఆసక్తిని కనబరిచారని, సరియైన చర్యలు గైకొంటే ఆస్ట్రేలియాలో ఈ వస్తువులకు మంచి గిరాకీ వుండగలదని హాండ్‌లూమ్స్ డైరెక్టర్ శ్రీ వి. కె దార్ చెప్పారు

ఆస్ట్రేలియాలోనుమరికొన్ని దేశాలలోను పర్యటించి ఇటీవలనేవచ్చిన శ్రీ దార్ పత్రికా విలేకరుల గోష్ఠిలో పై విధంగా చెప్పారు.

చేతిపరిశ్రమ వస్తువుల ఎగుమతికిగల అవకాశాలను పరిశీలించే నిమిత్తం కేంద్ర ప్రభుత్వం వసువుపైన అయిదుగురుసభ్యులగల ఒక పతినిధివర్గం ఆస్ట్రేలియా ఇండోనీసియా, మలేసియా, సింగపూర్‌లలో ఎర్పరిటించి వచ్చింది. మదాసు ప్రభుత్వ పరిశ్రమలు, కార్మికశాఖ కార్యదర్శి శ్రీ టి. లక్ష్మీనారాయణన్ ఈ ప్రతినిధివర్గానికి నాయకత్వం వహించారు.

ఈ ప్రతినిధివర్గంవారు ఆ దేశాలలో 19 రోజులపాటు పర్యటించి ఫిబ్రవరి 11వ తేదీన దేశానికి తిరిగివచ్చారు.

తాము ఎక్కడికి వెళ్ళినప్పటికి తమతో తీసుకువెళ్ళిన కరపత్రాలు, చేతి పరిశ్రమ వస్తువులతో ప్రదర్శనలను నిర్వహించేవారమని, ఈ ప్రదర్శనలకు ఆయా దేశాల డిపార్టుమెంటల్ స్టోర్సు అధిపతులను, ప్రముఖ దిగుమతిదారులను ఆహ్వానించేవారమని శ్రీ దార్ తెలియజేశారు.

ఆయా దేశాలలో వున్న భారతీయ వ్యాపారులను కూడా ఈ ప్రతినిధివర్గం వారు కలుసుకున్నారని మన వస్తువుల ఎగుమతుకుగల అవకాశాలను గురించి వారి వద్దనుంచి సమాచారాన్ని సేకరించామని శ్రీ దార్ చెప్పారు.

ప్రింటింగ్ చేయబడిన కిల్కు వస్త్రాలు ఎట్టి ఆస్ట్రేలియన్‌లు ఆసక్తిని కనబరిచారు. ఇవికాక గృహసామగ్రి, తువ్వాళ్ళు, చేనేత వస్త్రాలకు ఆస్ట్రేలియాలో మంచి గిరాకీ వుండగలదు.

ఇండోనీసియా, మలేసియా, సింగపూర్‌లలో లుంగీలకు మంచి గిరాకీ వున్నది.

ఇండోనీసియాలోని "సరినా" అనే డిపార్టుమెంటల్ స్టోర్సు వారు భారతీయ వస్తువులపట్ల ఎంతో కుతూహలాన్ని ప్రదర్శించి, తమ స్టోర్సులో భారత చేనేత వస్త్రాలకు ఒక ప్రత్యేక శాశ్వత భాగం ఏర్పాటు చేయగలమని చెప్పారని శ్రీ దార్ తెలిపారు.

ఆంధ్రప్రదేశ్‌లో తయారయిన చేనేత వస్త్రాలు, చేతి పరిశ్రమ వస్తువుల ఎగుమతులను అభివృద్ధి చేయడానికిగల అవకాశాలను గురించి వివరిస్తూ తాను ప్రత్యేకంగా ఒక నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించగలనని శ్రీ దార్ చెప్పారు.

విపణి వీధి

మద్రాసు మార్కెట్

(ఓపెనింగ్)

మద్రాసు, మార్చి 15 —

వేరుశనగ నూనె	440.00
వేరుశనగ పిండి	49.00
వేరుశనగపప్పు	170.00
ఆముదం నూనె	335.00

హైదరాబాద్ ధరవరలు

హైదరాబాద్, మార్చి 15—

శ్రీ కె జయప్రకాష్‌రామ్ అండ్ కో వారి వద్ద నేటి ధరవరలు ఈ విధంగా వున్నాయి, (ఫోన్ నెం. 43989)

[ధరలు 100 కె జి. లకు]

వసువు	140.00	150.00
కందులు	108.00	110.00
ఎర్ర కందులు	95.00	96.00
పెసలు	124.00	126.00
మినుములు	143.00	152.00
శనగలు	135.00	138.00
నల్ల ఉలవలు	60.00	63.00
తెల్లం	105.00	116.00
తైదులు	63.00	64.00
మిర్చి	350.00	370.00
చింతపండు కొత్తది	225.00	310.00
ఉల్లిగడ్డలు	28.00	35.00
తనుమలు	102.00	109.00
నువ్వులు [తెల్లవి]	220.00	250.00
ప్రతిగింజలు	80.00	88.00
పెద్ద కందిపప్పు	134.00	135.00
చిన్న కందిపప్పు	118.00	120.00
వేరుశనగపప్పు	114.00	115.00
ధనియాలు	185.00	195.00
ఇలాతికాయ	130.00	135.00
ఇలాతిపలు లు[పెద్దవి]	250.00	255.00
ఇలాతిఎలుకులు[చిన్నవి]	180.00	180.00
ఆముదాలు	145.00	148.00
మినపప్పు	198.00	198.00
పెసరపప్పు	168.00	170.00
మంచినూనె	45.00	—
గోధుమలు	140.00	145.00
ఎర్రగోధుమలు	115.00	120.00

విజయవాడ, మార్చి 15—

బులియన్ మార్కెట్

కిండి 1 కిలోగ్రామ్	355.00
10 గ్రాములు	8.60

కొబ్బరికాయలు [1000]

విజయవాడలో కొత్తవి	410.00
పాతవి	430.00
పాలకొల్లులో కొత్తవి	370.00
పాతవి	390.00
అమలాపురంలో కొత్తవి	350.00
పాతవి	390.00

ధాన్యం

అక్కుంపళ్ళు	31.13
నెంబర్లు	37.13

బియ్యం

అక్కుంపళ్ళు	65.82
నెంబర్లు	78.02

అపరాలు

కందులు	94.00
మినుములు	140.00
పెసలు	123.00
శనగలు	145.00
వేరుశనక్కాయ	147.82
వేరుశనగపప్పు	218.75
వేరుశనగనూనె	445.00

పబ్లిక్ మోటార్ రవాణా కనీస వేతనాల సంఘం

పర్యటన కార్యక్రమం

హైదరాబాద్, మార్చి 15—

రాష్ట్రప్రభుత్వం నియమించిన ప్రభుత్వ మోటార్ రవాణా కనీస వేతనాల సంఘం పర్యటన కార్యక్రమం ఈక్రింది విధంగా నిర్ణయింపబడినది.

కర్నూలు, 22; అనంతపురం, 23; కడప, 24; చిత్తూరు, 25; తిరుపతి, 26; నెల్లూరు, 27;

కర్నూలు, అనంతపురం, కడప, చిత్తూరు, నెల్లూరులలో జిల్లా లేబర్ ఇన్‌స్పెక్టరు కార్యాలయాలలో యజమానుల సంఘాలు, ఉద్యోగుల సంఘాలు సమర్పించిన విజ్ఞాపనలను సంఘం స్వీకరిస్తుంది.

తిరుపతిలో లేబర్ అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో సమర్పించబడిన విజ్ఞాపనలను కూడా ఈ సంఘం స్వీకరిస్తుంది.

ప్రముఖ రవాణా కంపెనీలను కూడా ఈ సంఘం సందర్శిస్తుంది.

మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్ మార్చి 14 వ తేదీన మాట్లాడుతూ ఆహారంలో తమ రాష్ట్రం వచే ఏడాదినాటికి స్వయం సమృద్ధిని పొందగలదన్న ఆశాభావాన్ని వ్యక్తపరచినట్ట బొంబాయి వార్త.

సూపర్ బజార్ సిబ్బంది తగ్గింపు

యాజమాన్యవర్గంవారికి శ్రీ మాధుర్ సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 15— సూపర్ బజార్ సిబ్బందిని తగ్గించి, వ్యయకర్తనం చేయవలసిన అవశ్యకత వున్నదని సూపర్ బజార్ యాజమాన్యవర్గం వారికి కేంద్ర వ్యవసాయ సహకారశాఖలో వినియోగదారుల సహకార సంఘాల రైజిస్ట్రార్ శ్రీ వి.వి. శ్రీ. మాధుర్ సూచించారు

సూపర్ బజార్‌లో ప్రస్తుతం 124 మంది సర్వీ అసిస్టెంట్‌లు 106 మంది హెల్పర్‌లు వున్నారు. వీరి నెలసరి జీతాల మొత్తం రు 41,000. ఇదికాక మేనేజింగ్ డైరెక్టర్‌కు ప్రతిపాదం చెల్లించాలి.

కొన్నికొన్ని డిపార్టుమెంటులలో అవసరానికి మించి సిబ్బందివున్నారని. ఈసిబ్బందిని తగ్గించడమే సంస్థే నాశనమయ్యే ప్రమాదమున్నదని శ్రీ మాధుర్ చెప్పారని తెలుస్తున్నది

అసిస్టెంట్, హార్డు-టైమ్ ఉద్యోగులను నియమించడం మంచిదని, సత్యులను చేర్చించే కృషిని తీవ్రతరం చేయాలని శ్రీ మాధుర్ చెప్పినట్ట తెలుస్తున్నది.

డైరెక్టరేల మండలి ఎదిహేను రోజుల కొకసారి కాని నెల రోజుల కొకసారికాని సమావేశమవ్వాలని కూడా శ్రీ మాధుర్ సూచించారట.

రామగుండంలో కొందిశీకులకు పునరావాస కల్పన

మొత్తం వ్యయాన్ని తానే భరించడానికి కేంద్రం నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 15— రామగుండంలో వస్త్ర పారిశ్రామికవాడను నెలకొల్పడానికి అయ్యే వ్యయంలో రాష్ట్ర ప్రభుత్వం 30 శాతం వ్యయాన్ని భరించాలన్న విజ్ఞప్తిని ఉపసంహరించుకొని మొత్తం వ్యయాన్ని తానే భరించడానికి కేంద్ర పునరావాస మంత్రిత్వ శాఖ అంగీకరించింది.

రామగుండంలో టెక్స్‌టైల్ మిల్లును నెలకొల్పనున్న కరీంనగర సహకార స్పిన్నింగ్ మిల్స్‌కు 10 లక్షల రూపాయలను, ఈ మొత్తాన్ని సొసైటీలో కొందిశీకుల పెట్టుబడి వాటాల కింద మదుపుపెట్టాలన్న షరతుపరించి, కేంద్ర పునరావాస శాఖ బదులు చేసింది.

ఈ పారిశ్రామికవాడలో సివిల్ పనుల నిర్మాణం ప్రారంభమైనది మిల్లులకు భవనాలేకాక, బాయ్లా నాకిస్తానల నుంచి వచ్చిన కొందిశీకుల నిమిత్తం వెయ్యిఇళ్ళను కూడా నిర్మిస్తున్నారు.

ఈ మిల్లుకు అవసరమైన యంత్రాలు కొనుగోలుకు ఆర్డర్లు ఇవ్వబడిన పి. యంత్రాలకింద రు. 25 లక్షలు వ్యయమవగలదని అంచనా.

జంట నగరాలలో ముతక ధాన్యాల టోకు, చిల్లరధరలు

హైదరాబాద్, మార్చి 15— ఆంధ్రప్రదేశ్ ముతక ధాన్యాలగిరిజన ధరల ఉత్తర్వు (1965 ప్రకారం హైదరాబాద్ నికింద రాబాద్ నగరాలలో (కంటోన్మెంట్ ప్రాంతతో సహా) ముతకధాన్యాల ధరలను (జొన్నలు, అమ్మకం పన్ను, సగటు రవాణా చార్జీలు, లాభాలు కలుపుకొని) ఈ క్రింది విధంగా నిర్ణయించినట్టు కలెక్టర్ ఒక ప్రకటన చేశారు:

తెల్లజొన్న టోకు: 63.90, చిల్లర 66.99, కిలోకు 67 పైసలు. సజ్జలు, పచ్చజొన్న టోకు 56.63 చిల్లర 59 63 (క్వింటాల్) కిలోకు 60 పైసలు.

మొక్కజొన్న టోకు 61.82, చిల్లర 64.82 (క్వింటాల్) కిలో 65 పైసలు.

రాజోలులో పాలప్రాజెక్టు

నిర్మాణానికి స్థల పరిశీలన

రాజోలు, మార్చి 15— పాలకు సంబంధించిన ప్రాజెక్టు స్థాపించడానికి ముందు వివిధ దృక్పథాలను సర్వేచేయడం అవసరం అని, ప్రణాళిక అమలుజరగడంలో అన్ని వర్గాల ప్రజలు చేయూత ఇవ్వవలసి వుంటుందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అదనపు కార్యదర్శి, పాల కమిటీసరు శ్రీ సి ప్రభాకరరావు మొన్న ఇక్కడ శ్రీ వీరభద్రపురమందిరంలో పాల సరవరా యూనియన్ వారు ఇచ్చిన మెమొరాండానికి జవాబుగా అభిభాషించారు.

సభకు సర్పంచ్ శ్రీ దారపురెడ్డి వెంకట్రామయ్య అధ్యక్షత వహించారు. స్థానిక న్యాయవాదులు శ్రీ పొన్నాడ హనుమంతరావు మెమొరాండం చదివారు. శ్రీయుతులు యర్రాప్రగడ సత్యనారాయణమూర్తి, నేదునూరి గౌరీపతిరావు, గోపరాజు సుందరరావు, పెచ్చెట్టు సూర్యనారాయణ కె. సత్యనారాయణ ప్రభృతులు మాట్లాడారు.

పాల అసిస్టెంటు ఇంజనీరు శ్రీ సి, సర్వేశ్వరరావు, డైరీ ఆఫీసరు శ్రీ అమంచి మధుసూదనరావు వెంటరాగా కమిటీసరు శ్రీ ప్రభాకరరావు ప్రాజెక్టు స్థలాలను పరిశీలించారు.

చౌకధరలకు పాఠ్య పుస్తకాలు

ఉస్మానియా విద్యార్థులకు త్వరలో లభ్యమయ్యే అవకాశం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 15 — మార్కెట్ రేట్ల కంటె చౌక ధరలకు పాఠ్యపుస్తకాలు కొనుగోలు చేసే అవకాశం త్వరలోనే ఉస్మానియా యూనివర్శిటీ విద్యార్థులకు కలుగనున్నది.

వినియోగదారుల సహకార స్టోర్సు నెలకొల్పబడి ఆ స్టోర్సు బుక్ స్టాలును ప్రారంభించినప్పుడు పాఠ్యపుస్తకాలు చౌక ధరలకు లభిస్తాయి.

యూనివర్శిటీల విమిత్తం కేంద్రం రూపొందించిన ఎత్తకాల క్రింది ఉస్మానియా యూనివర్శిటీకి లక్షరూపాయలు లభించనున్నాయి. అయితే, ఛ్యులు పెట్టుబడి వాటాల క్రింద 20 వేల రూపాయలు మదుపు పెట్టవలసి వుంటుంది. ఈ ఎత్తకాల క్రింది యూనివర్శిటి గ్రంథాలయం, కాత్రీయ పరిశోధనలను అమ్మవచ్చును. ఒక హోటల్‌ను, బుక్ బ్యాంకును నడపవచ్చును.

ఈ పెట్టుబడి వాటాధనాన్ని అప్పుడే వసూలు చేసినట్టు, ఈ విషయాన్ని కేంద్రానికి తెలియజేసి, సహాయంగా ఇస్తానన్న మొత్తాన్ని విడుదలచేయమని కోరినట్టు తెలుస్తున్నది

ఇండిపెండెంట్‌ల ఫ్రంట్ ఏర్పాటుకు శ్రీ వావిలాలకృషి

హైదరాబాద్, మార్చి 15 — రాష్ట్ర శాసన సభలో కాంగ్రెసుకు వ్యతిరేకంగా ఇండిపెండెంట్‌ల ఫ్రంట్‌ను ఏర్పాటుచేసే ఉద్దేశ్యంతో ఇండిపెండెంట్ శాసన సభ్యుల సమావేశాన్ని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ఏర్పాటు చేస్తున్నారు.

ఈ సమావేశం 17వ తేదీన జరుగుతుంది.

క్రీడాభిరామం

నేషనల్ హాకీ ఛాంపియన్‌షిప్:

యు.పి.పై హైదరాబాద్ గెలుపు: ఢిల్లీ జట్టుచే ఆంధ్ర ఓటమి

మదురై, మార్చి 15—

ఇక్కడ నిన్న జరిగిన నేషనల్ హాకీ చాంపియన్‌షిప్స్ మొదటి మ్యాచ్‌లో ఢిల్లీ జట్టు ఆంధ్రను ఓడించింది.

రెండవ మ్యాచ్‌లో ఉత్తరప్రదేశ్ జట్టుపై హైదరాబాదు విజయాన్ని సాధించింది

ఆంధ్రపై ఢిల్లీజట్టుకు 1-3 స్కోరుతో విజయం లభించగా హైదరాబాద్ జట్టు ఉత్తరప్రదేశ్‌పై 3-1 స్కోరుతో గెలుపొందింది.

భోపాల్-మద్రాసులమధ్య రెండవ మ్యాచ్ నేడు జరగగలదని ప్రకటించారు.

ఆంధ్ర జట్టు మొదట గెలుపొందగలదని అందరూ భావించారు. కాని ఫార్వర్డ్ స్థానాలలో వున్న ఆటగాళ్ళు సమర్థవంతంగా ఆడని కారణంగా ఆంధ్రజట్టు అపజయాన్ని ఎదుర్కొనవలసి వచ్చింది.

ఉత్తరప్రదేశ్, హైదరాబాద్ జట్టులమధ్య జరిగినఆటకొంతవరకు ఆసక్తిదాయకంగానే వున్నది. ఆట మొదటి సగంలో ఉత్తరప్రదేశ్ జట్టు ఆధిక్యం వహించింది అయితే రెండవ సగంలో హైదరాబాదు బాగా విజృంభించి ప్రత్యర్థులపై ఘన విజయాన్ని సాధించింది.

పూరన్‌సింగ్, అఖ్‌లాఖ్ అహ్మద్ మొదలగు ప్రముఖ ఆటగాళ్ళు ఉత్తరప్రదేశ్ జట్టులోవున్నందున హైదరాబాదు జట్టు ఛాటికి కొంతవరకైనా తటుకొనగలిగింది.

ఉత్తరప్రదేశ్ జట్టు మొదటి సగంలో హైదరాబాదుపై ఆధిక్యాన్ని సాధించినా, రెండవ సగంలో ఆటలో అంతగా శ్రద్ధ చూపలేదు హైదరాబాదు జట్టు ఈ అవసరాన్ని సక్రమంగా ఉపయోగించుకొన్నది. హైదరాబాదు జట్టుకు చెందిన ఫార్వర్డ్‌లు మహ్మద్, మదన్ లాల్‌లు తమ జట్టుకు విజయం చేకూర్చడానికి బాగా శ్రమించారు. ఫలితంగా విజయాన్ని చేజిక్కించుకొన్నారు. విజయానికి కారణమైన గోలును హైదరాబాదు జట్టు అదనపు సమయంలో అదిన ఆటలో ఆవుట్ సైడ్ లెఫ్ట్ హర్భజన్‌సింగ్ సాధించారు.

ఆటలో పాల్గొన్న ఉత్తరప్రదేశ్ జట్టుకి ఎ.ఎస్. వాలి, ఎ.కె. అరోరా, బల్‌దాన్ సింగ్, మహ్మద్, రాజ్‌కుమార్, హరిశంకర్ శర్మ, అఖ్‌లాఖ్ అహ్మద్, పూరన్‌సింగ్, డి.కె. అరోరా, ఇర్షాద్, మహమూద్.

హైదరాబాదు జట్టు: ఎమ్.ఏ. అయ్యాంగార్, ఎమ్.ఏ. ఖుద్దూస్, భాజా మొహినుద్దీన్, ఇషాక్, ఆనందస్, జి. ఆంటోనీ, సత్పాల్ లిగ్, ఎస్వర్డు, మహ్మద్, మదన్ లాల్, హర్భజన్‌సింగ్.

అంపైర్‌లు: యాకూబ్‌ఖాన్, పి. సి. జైన్.

సర్ ఫ్రాంక్ వోరెల్ మృతికి క్రీడాలోకం సంతాపం

మద్రాసు, మార్చి 15— వెస్టిండియన్ టెస్ట్ క్రికెటర్ సర్ ఫ్రాంక్ వోరెల్ మృతివల్ల క్రీడారంగం ఒక గొప్ప వ్యక్తిని కోల్పోయినదని అఖిల భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు గౌరవ కార్యదర్శి శ్రీ ఎస్. శ్రీరామన్ నిన్న పేర్కొన్నారు.

"సర్ ఫ్రాంకు మరణవార్త నాకు దిగ్భ్రాంతిని కలిగించింది. ఆయన మృతి వల్ల క్రీడా ప్రపంచం ఒక ప్రముఖుని కోల్పోయినది. క్రికెట్ ఆటలో ఆయనంత గొప్ప వ్యక్తి మరొకరు లేరు." అని శ్రీ శ్రీరామన్ తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

ప్రధాని ఇందిర సంతాపం

సర్ ఫ్రాంక్ వోరెల్ ఆకస్మిక మృతికి సంతాపాన్ని వ్యక్తంచేస్తూ, వోరెల్ కుటుంబానికి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నిన్న ఒక సంతాప సందేశాన్ని పంపారు వెస్టిండీస్‌లోని భారత హైకమిషనర్ ద్వారా ఈ సందేశాన్ని ప్రధాని పంపారు.

గులాం అహ్మద్ సంతాపం

"సర్ ఫ్రాంక్ వోరెల్ మృతివల్ల ఇండియాలో క్రికెట్ అభివృద్ధికి కృషిచేసిన ఒక గొప్ప మిత్రుని ఇండియా కోల్పోయింది" అని ఇండియన్ టెస్టు కెప్టెన్ శ్రీ గులాం అహ్మద్ (హైదరాబాద్) తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

ప్రస్తుతం జమైకాలో వున్న శ్రీమతి ఫ్రాంక్ వోరెల్‌కు హైదరాబాదు క్రికెట్ అసోసియేషన్ తరపున లయన సంతాప సందేశాన్ని కేబుల్ ద్వారా పంపారు

ప్రపంచంలోని అన్నిదేశాల నుంచి సర్ ఫ్రాంక్ వోరెల్ మృతికి సంతాపాన్ని వ్యక్తంచేస్తూ శ్రీమతి ఫ్రాంక్ వోరెల్‌కు సంతాప సందేశాలను పంపడం జరిగింది.

ఆస్ట్రేలియా క్రికెట్ కంట్రోల్ బోరు కార్యదర్శి సంతాపం

సర్ ఫ్రాంక్ వోరెల్ మృతి మాకు చాలా దిగ్భ్రాంతి కలిగించింది. ఆయన మా హృదయాలలో ఎల్లప్పుడు మెదలుతూనేవుంటారని ఆస్ట్రేలియా క్రికెట్ కంట్రోలుబోర్డు కార్యదర్శి తమ సంతాపాన్ని వ్యక్తంచేశారు.

ఆకాశవాణి

శుక్రవారం, మార్చి 17

విజయవాడ

357.1 మీ (840 కిలోపై)

ఉ॥ 6.00 వందేమాతరం, సుప్రభాతం, 6.20 భక్తిరంజని, 6.45 సూక్తిముక్తావళి, 6.50 బజారుధరలు, 6.55 విరామసంగీతం, 7.00 తెలుగులో వార్తలు, 7.15 గాంధి మార్గం, 7.40 ఎమ్. నరసింహారావు: వీణ, 8.30 హైదరాబాద్ ఎ వలె, మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం, 1.00 వనితావాణి, 1.50 తెలుగులో వార్తలు, సా॥ 5.30 స్థానిక ప్రకటనలు, 5.35 లలిత సంగీతం, 6.0 ప్రాంతీయ వార్తలు, 6.15 వాద్యబృందము, 6.25 ముఖ్య ప్రకటనలు, విరామ సంగీతం, 6.30 ఎటనీమలు, 7.00 తెలుగులో వార్తలు, 7.15 జయభేరి, 7.30 ఎస్. సి. పి. జగన్నాధచార్యులు, 9.20 విరామ సంగీతం, 9.30 సాహిత్య నందిని, 10.00 ఎమ్. నరసింహారావు: వీణ 0.35 జన గణ మన, ప్రసార సమాప్తి.

హైద

దానాంగ్‌లోని అమెరికా స్థావరంపై పెద్ద యెత్తున వియత్నాంగ్ గెరిల్లాల దాడి

దానాంగ్, మార్చి 15—

వియత్నాంగ్ గెరిల్లాలు నేడు ఇక్కడ అమెరికా వైమానిక స్థావరంపై దాడిచేశారు వారు అధికమైన పేలుడు శక్తిగల 140 మిలిమీటర్ షెల్స్‌ను ప్రయోగించారు

కడచిన మూడు వారాలలో బ్రహ్మాండమైన అమెరికన్ స్థావరంపై గెరిల్లా సేనలు జరిపిన దాడులలో ఇది రెండవది వారు తమ ముట్టడులలో శక్తిమంతమైన రాకెట్ కేంద్రాన్ని వినియోగించారు. ఈ కేంద్రం నుంచి అయిదుమైళ్ళవరకు మారణాయుధాలను ప్రయోగించవచ్చు.

సైగాన్‌కు ఉత్తరంగా 380 మైళ్ళలో వున్న ఈ స్థావరం గెరిల్లాల దాడికి లోనైనప్పటికీ అమెరికన్‌లలో ఎవరు గాయపడలేదని సైనిక ప్రతినిధి చెప్పారు.

కాని ఒక్క మారణాస్త్రం మాత్రం ప్రమాదకర స్థితిని కల్పించిందని అది ఉత్తర వియత్నాంపై దాడిచేయడానికి సమాయత్తమౌతున్న ఒక జెట్ విమానానికి చేరువన పడిందని ఆయన చెప్పారు.

కంబోడియన్ సరిహద్దులో భీషణ సమరం

సైగాన్, మార్చి 15— నిన్న కంబోడియా సరిహద్దు సమీపాన పెక్కు ఉత్తర వియత్నాం సైనిక దళాలు అమెరికా సేనలపై పెద్ద యెత్తున దాడి జరిపినపుడు భీషణ సమరం ఎజ్వరిల్లినట్టు ఇక్కడ అమెరికా సైనిక ప్రతినిధి చెప్పారు.

ఒక అమెరికన్ సైనికుడు మరణించాడని, 75 మంది గాయపడ్డారని ఆయన అన్నారు.

ఇదే ప్రాంతంలో 1965 సెప్టెంబర్, డిసెంబర్ మాసాలమధ్య సంకులసమరం జరిగింది.

నిన్న ఉత్తర వియత్నాం సేనలు సైనిక మండలానికి దక్షిణంగా వున్న ప్రాంతంలో రెండు హెలికాప్టర్లను కూల్చివేశాయి.

ఉత్తర వియత్నాం ఆరోపణ

హానోయ్, మార్చి 16 — అధిక జన సమర్థమైన నగరాలపై పారిశ్రామిక కేంద్రాలపై పెక్కుసార్లు దాడులు జరిపి, బాంబులను కురిపించడం ద్వారా యుద్ధవ్యాప్తికి అమెరికా తీవ్రతర చర్యలను గైకొన్నట్టు నిన్న ఉత్తర వియత్నాం విదేశాంగశాఖ ఆరోపించింది.

అమెరికా విమానాలు తమ దాడులలో బాంబులను, రాకెట్లను ఉపయోగించడంవల్ల పెక్కు మంది పౌరులు మరణించడమో, గాయపడడమో జరిగినట్టు ఒక ప్రకటనద్వారా విదేశాంగశాఖ తెలియజేసింది.

సైగాన్ సైన్యంనుంచి జనరల్ కో బర్తరఫ్

సైగాన్, మార్చి 15—ప్రస్తుతం హాంగ్‌కాంగ్‌లో అజ్ఞాతవాసం గడుపుతున్న మాజీ ఉపప్రధాని రక్షణ మంత్రి లెఫ్టినెంట్ జనరల్ గుయెన్ హూ కోను దక్షిణ వియత్నాం సైన్యం నుంచి బర్తరఫ్ చేశారు.

పుదుచేరి అసెంబ్లీలో పీపుల్స్‌ఫ్రంట్ ప్రతిపక్షం నాయకుడు శ్రీ వి. సుబ్బయ్య కాంగ్రెసు ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించారు.



కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ నాయకురాలుగా ఎని కైన పిదప పార్టీ సభ్యులను ఉద్దేశించి ప్రసంగిస్తున్న శ్రీమతి ఇందిరా గాంధి

"చైనాలో పరిణామాలు ప్రపంచశాంతికి ముప్పు"

జపాన్ ప్రధాని హెచ్చరిక

దక్షిణ ప్రాంతంలో దుర్భిక్షపరిస్థితులు

టోక్యో, మార్చి 1 —

చైనాలో ప్రస్తుతం కొనసాగుతున్న సాంస్కృతిక విప్లవ పర్యవసానం ఆసియాలోనే కాదు ప్రపంచ శాంతిపైనే తీవ్ర ప్రభావం కలుగజేయగలదని జపాన్ ప్రధాని శ్రీ ఇసాకు సాటో నిన్న హెచ్చరించారు

జపాన్ నూతన పార్లమెంటు ప్రారంభ సమావేశంలో ప్రధాని సాటో ప్రసంగిస్తూ చైనాలో నడుస్తున్న పరిణామాలను తమ దేశం తీవ్రంగా పరిశీలిస్తున్నదని అన్నారు. ఆర్థిక పథకాలను, రాజకీయాలను వేరు చేసి, చైనావాళ్లు తమ ఎత్తుకాన్ని జాగ్రత్తగా రూపొందించడం జరగగలదని ఆయన అన్నారు.

విదేశ వ్యవహారాలపై మరింత వివరమైన ప్రకటనను చేస్తూ జపాన్ విదేశాంగ మంత్రి శ్రీ టకియోమికి, కమ్యూనిస్టు చైనా నేడు తీవ్ర కల్లోల పరిస్థితిలో వున్నదని తెలిపారు. చైనా, రష్యా సంబంధాలు దెబ్బతినడం ఇందుకు పూర్తిగా దోహదం చేసినట్టు ఆయన తెలిపారు.

పరిస్థితిని జాగ్రత్తగా పరిశీలిస్తున్న విధానాన్ని జపాన్ ఇకముందు కూడా చైనా పట్ల అనుసరిస్తుందని ఆయన తెలిపారు. ఆసియా సమస్యలను ఆసియా-ఆసియన్ ప్రాంత సమస్యగా పరిగణించవలసిన తరుణం వచ్చిందని ఆయన అన్నారు.

ప్రస్తుత ప్రపంచంలో కొన్ని దేశాలు మాత్రమే స్వీయశక్తిపై తమ ప్రాదేశిక సమగ్రతను పరిక్షించుకొనగలవని ఆయన అన్నారు

పీకింగ్‌లో ప్రదర్శనలు

పీకింగ్‌లో నిన్న తిరిగి బ్రహ్మాండమైన ప్రదర్శనలు జరిగినవి.

నో యెట్ రివిజనిజం, బూర్జువా అభివృద్ధి నిరోధక విధానం అనుసరించే నాయకులను ప్రదర్శకులు తీవ్రంగా విమర్శించారు.

నెలరోజుల క్రితం రష్యా రాయబార కార్యాలయం వద్ద జరిగిన ప్రదర్శనలలో నిన్నటి ప్రదర్శనను పోలి వుంది.

"లియూషావ్ చీ నశించాలి". "పెంగ్ హైనిపింగ్ నశించాలి". "టావో చూ నశించాలి" "టాన్ జెన్‌లిన్ నశించాలి" అంటూ ప్రదర్శకులు నినాదాలు చేశారు.

వ్యవసాయ వ్యవహారాలలో నిపుణుడుగా భావించే ఉపప్రధాని టాన్ చెన్ లిన్‌ను కూడా అకస్మాత్తుగా నిన్న విమర్శించారు.

ఉపప్రధాని టాన్ కమ్యూన్‌లలోను గ్రామీణ ప్రాంతాలలోను పెట్టుబడిదారీ విధానాన్ని ప్రోత్సహించినట్టు అరోపించడం జరిగినది.

కార్మికులు సైనికుల మధ్య సంఘర్షణలు

కాంటన్ సమీపంలో హోసం జిల్లాలో ఫ్యాక్టరీలను స్వాధీనంచేసుకొనడానికి ప్రయత్నించే సైనికులతో కార్మికులు సంఘర్షణ పడుతున్నట్టు కాంటన్ నుంచివచ్చిన యాత్రికులద్వారా తెలియవచ్చింది.

సైనికులు స్వాధీనపరచుకొన్న ఫ్యాక్టరీలలో పనిచేయడానికి కార్మికులు నిరాకరిస్తున్నారనికూడ తెలుస్తున్నది. కాంటన్ నగరంలో కల్లోల పరిస్థితి నెలకొన్నది.

దక్షిణ చైనాలో క్షామ పరిస్థితి

దక్షిణ చైనాలోని పెక్కు జిల్లాలలో కరువు పరిస్థితులు ఏర్పడుతున్నాయని, ప్రజలు అకలితో బాధపడుతున్నారని మాస్కో రేడియో ప్రకటించింది. క్వాన్‌టుంగ్ జిల్లాలో ఆహారకొరతవల్ల హోటళ్ళు భోజనాలను మూసివేశారు.

పుకిన్, క్వాన్‌టుంగ్, హునాన్ ఇతర రాష్ట్రాలలో వేలాది రైతులు మావోవర్గీయులను వ్యతిరేకిస్తున్నారని, వసంతకాలపు వ్యవసాయపు పనులకు అటంకాన్ని కల్పించకుండా వుండడానికై ఈ రాష్ట్రాలలో సాంస్కృతిక విప్లవాన్ని ఆపవేసినా రైతు వ్యతిరేకత తగ్గలేదని తెలుస్తున్నది.

వెయ్యిమంది మరణించడమోగాయపడడమో జరిగిందని జాతీయ చైనా అనుకూల వార్తాపత్రిక న్యూ లైఫ్ ఈవినింగ్ పోస్ట్ ప్రకటించింది.

ఈ ప్రదర్శకులు సైనిక వ్యతిరేక నినాదాలను చేశారట. దక్షిణ చైనాలోని నాయ్‌హోయిలోను పెక్కు ఇతర స్థలాలలో రైతులు, కార్మికులు సమ్మె చేస్తున్నారట కాంటన్ పూర్తిగా సైన్యం అధీనంలో వున్నదట.

అమెరికాకు హెచ్చరిక

నవచైనా ఏర్పడినప్పటి నుంచి అమెరికా దీనిని ధ్వంసం చేయాలనే నిరంతరం ప్రయత్నిస్తున్నదని అమెరికా యుద్ధ చర్యలను 70 కోట్ల చైనా ప్రజలు ఎదిరించగలరని చైనా నేడు హెచ్చరిక చేసింది.

చైనా పై సైనిక ప్రయోగానికి దిగితే అది అమెరికా వినాశానికి దారి తీయగలదని పీకింగ్ పీపుల్స్ డైలీ సంపాదకీయంలో వ్రాసింది.

అమెరికా లేక ఇతర సామ్రాజ్యవాద దేశాలు చైనాను మితవాదంగా తయారు చేయాలని చేసే ప్రయత్నాలు ఎన్నటికీ సాగబోవని ఈ పత్రిక సూచించింది.

చైనా అంతర్జాతీయ వ్యాపార కమిటి చైర్‌మెన్ ఆత్మహత్య

టోక్యో, మార్చి 15— చైనా అంతర్జాతీయ ఎగుమతి కమిటి చైర్‌మన్ నాన్‌హాన్ చెంగ్‌పై ఆ కార్యాలయంలోని విప్లవవాదుల వర్గాన్ని అణచివేస్తున్నారని ఆరోపణచేసి, పెక్కు వారాల అవమానింపగా జనవరి 27వ తేదీన ఆత్మహత్య చేసుకున్నారని తెలుస్తున్నది

చైనా పెట్రోలియం పరిశ్రమ మంత్రి యుదియుని ప్రధాని చౌ-ఎన్-లైకు నమ్మద్రోహంగా వ్యవహరిస్తున్నారని మావోవర్గీయులు ఇటీవల వార్తా పత్రికలలో వ్రాశారు.

ఒక మిజో దుండగుని వధ

షిలాంగ్ మార్చి 15 — బజార్‌కు 25 మైళ్ళ దూరంలో వున్న డార్లంగ్ సమీపంలో భద్రతా దళాలకు చెందిన ఒక గస్తీ బృందానికి మిజో తిరుగుబాటు దారులకు జరిగిన ఘర్షణలో ఒక మిజో దుండగుడు మరణించాడు.

గస్తీ బృందంపై మిజో తిరుగుబాటు దారులు కాల్పులు జరిపారని, గస్తీబృందంలోని సైనికులు జరుపు కాల్పులు జరిపి ఒక మిజో దుండగుని వధించారని, వారి వద్ద నుంచి ఆయుధాలను, మందుగుండు సామగ్రిని భద్రతాదళాలవారు స్వాధీనం చేసుకున్నారని అధికారవర్గాల ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

భద్రతాదళాలలో ఎవ్వరూ మరణించలేదు.

కేరళ అసెంబ్లీలో మార్క్సిస్టు పార్టీ కార్యదర్శిగా శ్రీ టి. కె. రామకృష్ణన్, చీఫ్‌విప్‌గా శ్రీ టి. కె. కృష్ణన్ ఎన్నికైనట్టు తిరువేంద్రం వార్త.

సుకర్నో ఆరోగ్య పరిస్థితి

పూర్తిగా క్షీణించినదని జనరల్ సుహర్తో ప్రకటన

జకర్తా, మార్చి 15—పదవీభ్రష్టునిగా చేయబడిన ఇండోనేసియా అధ్యక్షులు సుకర్నో ఆరోగ్యం క్షీణించిందని శాఖాపరిక అధ్యక్షులు సుహార్తో మొన్న రాత్రి ప్రకటించారు.

జనరల్ సుపర్ద్‌జోకు మరణ దండన

సింగపూర్, మార్చి 15 — జకార్తా సైనిక న్యాయస్థానం జనరల్ సువర్దుజోకు మరణ దండన విధించింది. సైనిక బలం ద్వారా ఆయన ఇండోనేసియా ప్రభుత్వాన్ని కూలదోయ ప్రయత్నించాడని అరోపించబడింది.

16-3-67 నుండి
శ్రీ లీలామహల్ - విజయవాడ
రోజూ 3 ఆటలు
ఆదివారం ఉదయం ఆటకూడా కలదు
జెర్రీలూయీ నటించిన
డిస్ఆర్డర్లీ ఆర్డర్లీ
Disorderly Orderly
(సెన్సిటివ్)

అధిక పంట
అధిక రాబడి
అధిక పొదుపులు
Kirloskar
డీజెల్ ఎంజిన్లా
సహాయపడేది
కిర్లోస్కర్ ఇంజిన్లు, కంపు పెట్రోలు లేదా డీజెల్ ఎంజిన్లు బహు పనిచేస్తాయి. కొండర లేకుండా పనిచేస్తూ, పంటను, రాబడిని మెరుగుపరచడానికి తోడ్పడతాయని చేతు గన్నవి. ఇంతే శక్తిగల ఇతర ఇంజిన్ల కంటే కిర్లోస్కర్ ఇంజిన్లలో పనిచేసే మూడు వాడవడం వలన, మూడు రెట్లు ఇంధనం తక్కువ అవుతుంది. అంతేకాక, కిర్లోస్కర్ పీల్చే శబ్దం చేయకుండా ఉండడం వలన, విశ్రమించేటప్పుడు పనిచేసే పని, విశ్రాంతిగా, సులభంగా దొరుకుతాయి.

శక్తి 1 కి హెచ్‌పి ఇంజిన్
పని 1 కి హెచ్‌పి ఇంజిన్ 1 ఎం 10 హెచ్‌పి ఇంజిన్
కిర్లోస్కర్ ఆయిల్ ఎంజిన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీసు : ఎల్విన్‌స్టన్ రోడ్, పూనా-3 (ఇండియా)
TOM & RAY
KO. 4641 TEL
ఆమోదిత డిస్ట్రిబ్యూటర్లు : గుంటి అండ్ కం. సైదాబాద్, 128 మహాత్మా గాంధి రోడ్, సికింద్రాబాద్, హైదరాబాద్-3.
ఆమోదిత వ్యాపారులు : (1) తెలంగాణా ట్రేడర్స్, జయప్రకాశ్ నారాయణ్ రోడ్, వరంగల్-2. (2) నలుమాచు కొండయ్య అండ్ కం., ఉస్మాన్‌గంజ్, రామ్‌నగర్ 3) శ్రీనివాస్ ఇంజినీరింగ్ కం., జోగిపేట, అందోల్ తా., మెదక్ జిల్లా (4) కిర్లోస్కర్ బ్రదర్స్ లి., రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్ హైదరాబాద్-3. (5) నాగార్జున ట్రేడర్స్, సుభాష్ రోడ్, నల్గొండ.
ఆమోదిత డిస్ట్రిబ్యూటర్లు : కిర్లోస్కర్ బ్రదర్స్ లి., రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్, హైదరాబాద్-3.
ఆమోదిత వ్యాపారులు : (1) శ్రీ కుసుమ హరనాథ్ ఇంజినీరింగ్ కం., దాబాగార్డెన్స్, జయనగరం, మెయిన్‌రోడ్, రాజమండ్రి. మునిసిపల్ ఆఫీస్ రోడ్ విజయవాడ. మునిసిపల్ బిల్డింగ్స్, కర్నూల్ (2) శ్రీ దత్తాత్రేయ ఇంజినీరింగ్ కం., మెయిన్ రోడ్ కాకినాడ (3) వీరభద్ర బదర్ ఫౌండ్రి, విడదవోలు, పశ్చిమ గోదావరి జిల్లా (4) సీవ ఇంజినీరింగ్ కం., స్టేషన్ రోడ్, గుంటూరు (5) రెడి అండ్ కం., కాడపట్రి జిల్లా, అనంతపురం—సుభాష్ రోడ్, అనంతపురం.
ఆమోదిత డిస్ట్రిబ్యూటర్లు కిర్లోస్కర్ బ్రదర్స్ లి., కిర్లోస్కర్ వాడి, జిల్లా సాంగ్లి.
ఆమోదిత వ్యాపారులు : రీ అండ్ కం., కస్తూరి రంగ అయ్యంగార్ రోడ్, మద్రాసు-18, తానప్పచెట్టి స్ట్రీట్, కుప్పుస్వామి, చిత్తూర్.
ANDHRA PRADESH.

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd. Vijayawada-2.
Editor Narla Venkateswara Rao

వాహినీవారి
రంగులరాట్నం
నిర్మాత-దర్శకుడు: బి.యన్.రెడ్డి

నేడే చూడండి

మంగమ్మ శపథం
విజయవాడ - జైహింద్ టాకీస్
రాజమండ్రి - కృష్ణా పిక్చర్ ప్యాలెస్
నెల్లూరు - విజయలక్ష్మి టాకీస్

క్రిక్కిరిసిన ప్రేక్షకులతో ప్రదర్శింపబడుచున్న
గౌతమి పిక్చర్స్
నిరోధి 3 వ వారం
దర్శకత్వం-కథ
వి.దాదామిరాసీ
నిర్మాత:
యన్.రామబ్రహ్మం

డిస్ట్రిబ్యూటర్స్:
ఆంధ్ర: గౌతమి
తెలంగాణా: శ్రీనేషనల్ ఆర్ట్ పిక్చర్స్
రాయలసీమ: విజయా పిక్చర్స్
మైసూర్ వినస్ మూవీస్
VIJAYA